నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
శుక్రవారం 7 మార్చి 2025 పేజీలు 8

భూపరిహారం అందించి ఆదుకోవాలి

నియోజకవర్గ సమస్యలపై అసెంబ్లీలో ఎమ్మెల్యే ఉగ్ర గళం

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గంలో జాతీయ రహదారులు నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే నిర్మాణంలో భూములు ,గృహాలు కోల్పోతున్న వారికి పరిహారం అందించి ఆదుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో కనిగిరి నియోజకవర్గ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. మైదుకూరు సింగరాయకొండ 167బి హైవే రోడ్డులో భూసేకరణ సమయంలో ప్రభుత్వ భూమి కింద నిర్ణయించి జీరో అవార్డు ఇవ్వడం జరిగిందన్నారు. వాస్తవ పరిస్థితుల దృష్ట్యా అక్కడ పట్టదారులు ఉన్నారని కానీ యజమానులకు భూ పరిహారం అందచేయలేదని తెలిపారు. దీనితో పట్టదారులు అంగీకరించక పోవడంతో హైవే రోడ్డు నిర్మాణ పనులకు ఇబ్బందిగా

మిగతా 3లో

కుందేరుకు పూర్వవైభవం?!

దశాబ్దాలుగా కబ్జాదారుల కోరల్లో వందల ఎకరాల భూమి

ప్రక్షాళన దిశగా నేడు యంత్రాంగం అడుగులు

కలెక్టర్ ఆదేశాలతో ఆక్రమణదారులకు నోటీసులు జారీ

చీరాల, మేజర్‌న్యూస్: దశాబ్దాలుగా ఆక్రమణలకు గురవుతున్న కుందేరు వాగుకు మోక్షం లభించనుంది. కబ్జాదారుల కోరల్లో చిక్కుకొని బక్కచిక్కిపోయిన కుందేరు భూమి ప్రక్షాళనపై అధికార యంత్రాంగం దృష్టి పెట్టింది. వరద ముంపు నుంచి వందల గ్రామాలను ఆది నుంచి కాపాడుతూ వస్తున్న కుందేరు వాగు కబ్జాపై కూటమి ప్రభుత్వం సీరియస్‌గా వ్యవహరిస్తుంది. ఈ నేపథ్యంలో బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి నేతృత్వంలో రెవెన్యూ అధికారులు కుందేరు ఆక్రమణల తొలగింపుపై చర్యలు మొదలు పెట్టారు. దీంతో కుందేరు అక్రమణల ప్రక్షాళనకు అధికారులు వేస్తున్న అడుగులపై చీరాల, వేటపాలెం, బాపట్ల, చిన్నగంజాం ప్రాంతాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

వరద ముంపు గ్రామాలకు రక్షణ కవచం

దశాబ్దాల క్రితం ఏర్పడిన కుందేరు వాగు బాపట్ల జిల్లాలోని 15 వందల ఎకరాల్లో విస్తరించి చీరాల, బాపట్ల, వేటపాలెం, చినగంజం మండలాల మీదగా ప్రవహిస్తూ సముద్రంలో కలుస్తుంది. 400 మీటర్ల విస్తీర్ణంలో ప్రవహించే ఈ కాలువ ద్వారా వరద నీరు నేరుగా సముద్రంలో కలుస్తోంది. మొదట సాగునీరు కూడా ప్రవహించే ఈ కాలువ చివరకు మురుగు నీరు పారుదలకు ప్రధాన మార్గమైంది. ఇలా వరుద నీరుతోపాటు మురుగునీరు కూడా నేరుగా సముద్రంలోకి వెళ్తుండేది. వరదలు సంబవించిన సమయంలో పలు గ్రామాల్లో ఇళ్లలో నిలిచిన వర్షం నీరు ఈ కుందేరు కాలువ ద్వారా నేరుగా

మిగతా 3లో

8న మార్కాపురంలో మహిళా దినోత్సవ వేడుకులకు ముఖ్యమంత్రి హాజరు

పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి స్వామి, ఎమ్మెల్యే కందుల, జిల్లా కలెక్టర్, ఎస్పీ, ముఖ్యనేతలు

అధికారుల సమన్వయంతో పర్యటనను విజయవంతం చేయాలని ఆదేశం

సీఎం పర్యటన ఏర్పాట్లు ముమ్మరం

మార్కాపురం, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 8వ తేదీన మార్కాపురం మండలంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రానున్నారు. ఈ క్రమంలో పట్టణంలో పర్యటన ఏర్పాట్లు ముమ్మరం చేశారు. పనుల్లో శాఖాధికారులు నిమగ్నమయ్యారు. గురువారం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, జిల్లా సంయుక్త కలెక్టర్ గోపాలకృష్ణ, జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్, అధికారులతో కలిసి పనులను పరిశీలించారు. అనంతరం మంత్రి స్వామి మాట్లాడుతూ 8న ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని సూచించారు. శాఖాధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ముఖ్యమంత్రి వచ్చిన దగ్గర నుండి వెళ్లే వరకు ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. మంత్రి స్వామి వెంట కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఎస్పీ ఏఆర్ దామోదర్,

మిగతా 8లో

అభ్యంతరం లేని అక్రమిత భూముల క్రమబద్ధీకరణ

గ్రామకంఠం భూములకు కూడా విముక్తి - 22ఏ నుంచి ప్రైవేట్ భూముల తొలగింపు

అసెంబ్లీలో రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్

రేపల్లే, మేజర్‌న్యూస్: నిరుపేదలకు, భూయజమానులకు న్యాయం చేయాలనే లక్ష్యంతో 22ఏ నిషేధిత భూముల జాబితా నుంచి ప్రైవేట్ భూములను తొలగించాని నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. అసెంబ్లీ సమావేశాల్లో గురువారం ఆయన మాట్లాడుతూ ప్రజలకు న్యాయం చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. నిషేధ ఆస్తుల జాబితా నుంచి ప్రయివేట్ భూములను ఎలా తొలగించాలనేది స్పష్టంగా మెమోలో తెలిపామని చెప్పారు. ఈ మేరకు అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. పంచాయతీలలో ఉన్న గ్రామ కంఠాల్లో ఉండే ప్రయివేట్ వ్యక్తుల ఆస్తులను కూడా నిషేధ జాబితా నుండి తొలగించాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. దీనికి సంబంధించి 2015లోనే అప్పటి కూటమి ప్రభుత్వం 187 జీవోను ఇచ్చిందని గుర్తు చేశారు. పంచాయతీలకు చెందిన సామాజిక ఆస్తులు మినహా మిగిలిన ఆస్తులను నిషేధ జాబితా నుండి తొలగిస్తూ ఆ జీవో ఇచ్చారని చెప్పారు. అయితే గత ప్రభుత్వం రీ సర్వే చేసిన సందర్భంలో రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో 4,157 ఎకరాలను నిషేధ జాబితాలో పెట్టారని, దీని వల్ల సామాన్యులు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో గ్రామ కంఠంలోని ప్రయివేట్ ఆస్తులను పరిశీలించి నిషేధ జాబితా నుంచి తొలగించాలని నిర్ణయించినట్లు చెప్పారు. కాగా రాష్ట్ర వ్యాప్తంగా అభ్యంతరం లేని ప్రభత్వ భూములను ఆక్రమించుకొని ఇల్లు కట్టుకున్న వారికి క్రమబద్ధీకరణ చేస్తున్నామని చెప్పారు. వీరికి ఏడాదిపాటు సమయం ఇచ్చామని, వీరంతా ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. గత ప్రభుత్వం భూముల రీసర్వేను ఫార్సుగా మార్చిందని, సరిహద్దు రాళ్లపై, పాస్ పుస్తకాలపైన బొమ్మలు వేసుకోవాలనే కాంక్షతో రీసర్వేను తప్పుల తడకగా మార్చిందని విమర్శించారు. కానీ తమ ప్రభుత్వం భూయజమానులకు న్యాయం చేయాలనే లక్ష్యంతో సమగ్రంగా రీసర్వే చేయిస్తున్నామని మంత్రి చెప్పారు.

14న జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి

జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, కంది రవిశంకర్ పిలుపు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : పిఠాపురంలో ఈనెల 14న జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, నాయకులు కంది రవిశంకర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం ఒంగోలులోని రవి ప్రియమాల్‌లో కొండేపి, దర్శి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. షేక్ రియాజ్ మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేయాలని, జిల్లా నుండి పెద్ద ఎత్తున రావాలని పిలుపునిచ్చారు. జిల్లా నాయకులు రవిశంకర్ మాట్లాడుతూ ఆవిర్భావ సభ కని విని ఎరగని రీతిలో జరగబోతుందని కలిసికట్టుగా అందరూ ఆ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

మహిళలకు 'సెల్ఫ్ డిఫెన్స్' రక్షణ కవచం: ఎస్పీ ఏఆర్ దామోదర్

పోలీస్ మైదానంలో ఆత్మరక్షణపై విద్యార్థినులకు అవగాహన

మాతృమూర్తులను సన్మానించిన రజని

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా బాపట్ల పట్టణం భీమా వారి పాలెం పార్కులో బండ్రెడ్డి రజని ఆధ్వర్యంలో మాతృమూర్తులైన మహిళలకు పాద సేవ చేసుకొని వారికి పండు తాంబూలం తో పాటు పట్టు వస్త్రాలు పంపిణీ చేసి శాలువాతో సన్మానించారు. అనంతరం రజని మాట్లాడుతూ మహిళలందరూ ముందు రోజుల్లో ఎన్నో మంచి మంచి కార్యక్రమాల్లో పాల్గొని సమాజ సేవ చేయాలని మహిళల ద్వారానే ఏ సేవ అయినా ఏ కార్యక్రమమైనా ముందుకు సాగుతుందని మహిళ నడుము బిగిస్తే ప్రపంచానికే ఎనలేని శక్తి వస్తుందని బండ్రెడ్డి రజని అన్నారు.

విద్యార్థినులకు పోలీస్ స్టేషన్ రికార్డులపై అవగాహన

నిజాంపట్నం, మేజర్ న్యూస్: విద్యార్థినిలు చదువుతో పాటు భవిష్యత్తులో తాను ఎన్నుకునే రంగానికి అవగాహన కలిగి ఉండాలని ఎస్సై కే. తిరుపతిరావు విద్యా ర్థులకు సూచించారు. మహిళా దినోత్సవ వారోత్సవా ల లో భాగంగా జిల్లా అధికారుల ఆదేశాల మేరకు గురు వా రం నిజాంపట్నం ఆల్ కమర్ పాఠశాల విద్యార్థినీలకు నిజాం పట్నం ఎస్సై కి తిరుపతిరావు, సిబ్బంది కలసి పోలీ స్ స్టేషన్లో ఓపెన్ హౌస్ ప్రోగ్రాం లో భాగంగా పోలీస్ స్టేషన్లో సిబ్బంది యొక్క విధులు, రికార్డులు, నిర్వహణ, కమ్యూ నికేషన్ సిస్టం, కంప్యూటర్ రూమ్, నూతన సాంకే తిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నేరస్తులను పట్టుకునే విధానం మరియు స్టేషన్ హౌస్ మేనేజ్మెంట్ నిర్వహణ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించేలాగా వివరించారు.

జనసేన పార్టీ ఆవిర్భవ సభకు సైనికులు తరలిరావాలి: పృథ్వీ

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: బడుగు బలహీన వర్గాల కోసం ఆవిర్భించిన పార్టీ జనసేన పార్టీ అని చెరుకుపల్లి మండల పార్టీ ఉపాధ్యక్షులు మొహమాటం పృథ్వి అన్నారు. గురు వారం చెరుకుపల్లిలో ఆయన విలేకరు లతో మాట్లాడుతూ ఈనెల 14వ తేదీన పిఠాపురంలో జన సేన పార్టీ12వ ఆవిర్భవ దినోత్సవం సభ జరుగుతుం ది. పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అధ్యక్షతన భారీగా ఆవి ర్భావ దినోత్సవ సభ జరుపుటకు పార్టీ నిర్ణయించి ందని ఆయన తెలి పారు. కావున మండలంలోని జన సైనికు లు, వీర మహి ళలు పెద్ద ఎత్తున ఈ సభకు హాజరై ఈ ఆవిర్భవ దినోత్సవ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

5, 7 తరగతుల విద్యార్థులకు ప్రతిభా పరీక్ష

నగరం, మేజర్ న్యూస్: మండల పరిధిలోని పూడివాడ శ్రీ అచ్యుత ప్రాథమికోన్నత పాఠశాలలో ఈ నెల 11వ తేదీన 5, 7 తరగతులు చదువుతున్న విద్యార్థులకు ప్రతిభా పరీక్ష నిర్వహిస్తున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ యల్లాప్రగడ శ్యామసుందరం తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ స్థానిక మండల పరిధిలోని ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న 5, 7 తరగతుల విద్యార్థులు ఈ పరీక్షకు అర్హులని, అదే రోజు ఉదయం గం.9.30కు పరీక్షలో పాల్గొనే విద్యా ర్థులు పాఠశాలకు చేరుకోవాలని సూచించారు. ఈ పరీక్షకు ఒక్కో పాఠశాల నుంచి ఎంత మంది విద్యార్థు లు హాజరవుతున్నారో ఈ నెల 8వ తేదీ లోపుగా పాఠ శాల ప్రధానోపాధ్యాయులు జ్యోత్స్నకు తెలియజేయా లన్నారు. మరిన్ని వివరాలను మొబైల్ నెంబరు 9989 276771 లో సంప్రదించాలని శ్యామసుందరం కోరారు.

ఎస్సీ, ఎస్టీ జర్నలిస్ట్ క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్

రేపల్లే, మేజర్‌న్యూస్: దళిత జర్నలిస్టుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎస్సీ,ఎస్టీ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కొత్తపల్లి రమేష్ అన్నారు. బాపట్ల జిల్లా ఎస్సీ ఎస్టీ జర్నలిస్టు అసోసియేషన్ నూతన కార్యవర్గంతో జిల్లా కలెక్టర్ జే వేంకట మురళీని గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పత్రిక రంగంలో పనిచేస్తున్న ఎస్సీ ఎస్టీ జర్నలిస్ట్ లకు వృత్తిపరంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కార దిశగా నూతన కార్యవర్గ సభ్యులు పని చేయాల న్నారు. జర్నలిస్టులను ఐక్య పరచి అసోసియేషన్ బలోపే తానికి కృషి చెయ్యాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జే వేంకట మురళీ చేతుల మీదుగా క్యాలెండర్ ను ఆవిష్కరించారు. బాపట్ల జిల్లా ఎస్సీ ఎస్టీ జర్నలిస్ట్ అసోసి యేషన్ అధ్యక్షులుగా గుమ్మడి సూర్యప్రకాష్ ఎంపికవ్వగా ,ప్రధాన కార్యదర్శిగా గూడూరు రమేష్ బాబు, గౌరవ అధ్యక్షులుగా బొడ్డు మణి వరకుమార్ ఉపాధ్యక్షులుగా కర్ర జయరావు, సహాయ కార్యదర్శిగా గుడిమొటి అశోక్ కుమా ర్, గౌరవ ఉపాధ్యక్షులుగా జీవి ప్రసాద్ ఎంపికయ్యారు.

మల్ల యుద్ధ యోధులు శివకుమార్‌కు సన్మాన సభ

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఇనుప కండరాలు ఉక్కు నరాలు వజ్ర సంకల్పం ఉన్న యువత ఈ దేశానికి అవసరం అన్న స్వామి వివేకానంద ప్రకటన ప్రేరణతో యువకులకు కర్ర సాము,కత్తి సాము,మల్ల యుద్ధము వంటి ప్రాచీన భారత యుద్ధ విద్యలు ఉచితముగా నేర్పిన శ్రీవల్లి శివకుమార్ నిజమైన దేశభక్తులని సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ కొనియాడారు. బాపట్ల జమేదారు పేటలోని సాహితీ భారతి కార్యాలయంలో జరిగిన శివకుమార్ సన్మాన సభకు నరసింహ వర్మ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన దగ్గుమల్లి శామ్యూల్ మాట్లాడుతూ ప్రముఖ నటులైన ఎన్టీ రామారావు, శివాజీ గణేషన్, ఎంజీఆర్, కన్నడ రాజ్ కుమార్ వంటి వారికి కత్తి సాము నేర్పిన ఘన చరిత్ర శివకుమార్ దని ప్రశంసించారు. ప్రముఖ రంగస్థల, టీవీ నటులు మున్నం మస్తాన్ రెడ్డి మాట్లాడుతూ నిష్పలాపేక్షతో ఎందరో యువకులకు మార్షల్ ఆర్ట్స్ నేర్పిన త్యాగధనులు శివకుమార్ అని వివరించారు. ప్రముఖ సాహితీవేత్త కాళిదాసు మాట్లాడుతూ నాటి కర్ణాటక ముఖ్యమంత్రి నిజ లింగప్ప చేత మహాబలుడు అనే బిరుదు తో పాటు సూపర్ మాన్, ఆంధ్ర టైగర్, వీరాధివీర వంటి బిరుదులతో శివకుమార్ అభిమానుల చేత కీర్తించబడ్డారని తెలియజేశారు. సాహితీ భారతి కోశాధికారి ఆదం షఫీ మాట్లా డుతూ బ్రిటిష్ హయాంలో మీటర్ గేజ్ రైలుతో పోటీపడి పరిగెత్తి రైలు కన్నా ఐదు నిమిషాలు ముందుగా గమ్యస్థానాన్ని చేరుకున్న ఘనత శివకుమార్ దని తెలియజేశారు. ఈ సభలో ఏం జాకబ్, కస్తూరి శ్రీనివాస రావు, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి తదితరులు శివకు మార్ ని దుశ్శాలువలతో పూలమాలలతో సన్మానించారు.

పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా అధికారి సురేష్

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ఈనె ల 17వ తేదీన జరుగునున్న పదవ తరగతి పరీక్షల్లో భాగంగా నిజాంపట్నం బి సి రెసిడెన్స్ గురుకుల పాఠశాలలో ఏర్పాటుచేసిన 10 వ తరగతి పరీక్షా కేంద్రాన్ని బాపట్ల డిప్యూటీ ఎడ్యుకేషన్ జిల్లా అధికారి కె. సురేష్ గురువారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యా ర్థులకు పరీక్ష వ్రాయుటకు అవసరమైన బెంచీలు, వసతు లను పరిశీలించుటకు వచ్చినట్లు చెప్పారు. పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ నిజాంపట్నం జిల్లా పరిషత్ హై స్కూల్ పరీక్ష కేంద్రంలో 210 మంది విద్యార్థులు, అడవులదీవి హై స్కూల్ పరీక్ష కేంద్రంలో 180 మంది విద్యార్థులు, ముత్తుపల్లి పరీక్ష కేంద్రంలో 135 మంది విద్యార్థులు మొత్తం 677 మంది విద్యార్థులు పరీక్ష వ్రాయుటకు హాజరుకానున్నట్లు ఆయన చెప్పారు. ఆయన వెంట నిజాంపట్నం ఎంఈఓ లు ఆర్. శోభా చంద్, జి. శేష గోపాలం, పాఠశాల ప్రిన్సిపల్ నాగమల్లేశ్వరరావు ఉన్నారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మండలంలోని కొత్తపాలెం నక్షత్ర నగర్ లో మూడు పూరి ఇల్లు దగ్ధం కాగా రూ 10 లక్షల రూపాయల ఆస్తి నష్టం సంభవించినట్లు అగ్నిమాపక సిబ్బంది మరియు రెవెన్యూ అధికారులు తెలిపారు. వివరాలలోకి వెళితే గురువారం కొత్తపాలెం నక్షత్రం నగర్ గ్రామానికి చెందిన మోపిదేవి శివనాగరాజు, కొక్కిలిగడ్డ బాలకృష్ణ, మోపిదేవి మేరా సాహెబ్ లకు చెందిన మూడు పూరీలు షార్ట్ సర్క్యూట్ కారణంగా ఖాలి బూడిదయ్యాయి. మోపిదేవి శివ నాగరాజుకు చెందిన డీజల్ ఇంజన్, వలలు, మరియు బైక్, ఇంటిలో సామాగ్రితో పాటు ఇంటిలో దాచి ఉంచిన 50 వేల రూపాయలు క్యాష్ కాలిపోయినట్లు ఆస్తి నష్టం 6 లక్ష రూపాయలు ఉంటుందని అధికారులు చెప్పారు. అలాగే కొక్కిలిగడ్డ బాలకృష్ణ ఇంటి తో పాటు సామాగ్రి మరియు మోపిదేవి మీరా సాహెబ్ ఇంటితోపాటు సామాగ్రి అగ్నికి ఆహుతయాయి ఈ మూడు గృహాలు కాలి పొగ ఆస్తి నష్టం సుమారు పది లక్షల రూపాయలు ఉంటుందని అధికారులు తెలిపారు. సమాచారం అందుకున్న రేపల్లె అగ్నిమాపక సిబ్బంది వచ్చేసరికి జరగాల్సినదంతా జరిగిపోయిందని గ్రామస్తులు తెలిపారు.

బాల్య వివాహాలు చేయరాదు

కొల్లూరు, మేజర్‌న్యూస్: తల్లిదండ్రులు బాలికలకు యుక్త వయసు వచ్చేవరకు వివాహాలు చేయరాదని కొల్లూ రు సెక్టార్ సూపర్వైజర్ విజయలక్ష్మి అన్నారు. గురువారం ఎస్సీ కాలనీలో అంగన్వాడీ కేంద్రంలో జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా బాల్యవివాహాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సమావేశంలో విజయలక్ష్మి మాట్లాడుతూ బాల్యవివాహాలు చేయటం వల్లఆరోగ్యం క్షీణిస్తుందన్నారు.

పశువులకు ముందస్తు గాలికుంటు వ్యాధికి టీకాలు

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గాలి కుంటు వ్యాధి టీ కాలు 1.03.2025 నుండి 31.03. 2025 వరకు ప్రతి ఊరిలో పశుసంవర్ధక శాఖ తరపున అన్ని పశువులకు ఉచితముగా టీకాలు వేస్తారు వ్యాధి సోకక మునుపే టీకాలు వేయించుకుంటే పశువులను ఆరోగ్యంగా ఉంచుకోవడం జరుగు తుం ది.వ్యాధి సోకినట్లయితే అధిక జ్వరము కారణంగా పాల దిగుబడి తగ్గుతుంది. నోటిలో పుండ్ల వలన మేత తినలేవు తద్వారా పశువులు నిరసించిపోతాయి. గిట్టల మధ్య పుండ్ల వలన నడవలేక పోతాయి పోషకులు రాకమునుపే వైద్యం చేసిన తిరిగి మరల అదే స్థాయి పాల దిగుబడి పశువులు ఇవ్వవు అందు కని పశువు పోషకులు వ్యాధి రాకము నుపే పశుసంవర్ధక శాఖ సిబ్బంది మీ ఊరిలోకి వచ్చినప్పుడు తప్పకుండా గాలికుంటు టీకాలు వేయించుకోవాలి పిట్టలవాని పాలెం మండల పశు వైద్యాధికారి డాక్టర్ కిరణ్ తెలిపారు.

మహిళాభ్యుదయానికి సంక్షేమ పథకాలు

నగరం, మేజర్ న్యూస్: మహిళా దినోత్స వ వారోత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని మంత్రిపాలెం ఇండియన్ బ్యాంకు వద్ద పల్లపట్ల ఐసీడిఎస్ ఆధ్వ ర్యంలో మహిళలకు వివిధ పథకాలపై గురువారం అవగాహన సదస్సు నిర్వహి ంచారు. పల్లపట్ల ఐసీడిఎస్ సీడీపీఓ సుచిత్ర, ఇండియన్ బ్యాంక్ మేనేజరు సత్యసాయిలు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే కుటుం బాలు సుఖసంతోషాలతో ఉంటా య న్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహి ళాభ్యుదయానికి ఎన్నో సంక్షేమ పథకా లు ప్రవేశపెట్టి అమలు చేస్తోం దంటూ అందులో భాగంగా ప్రత్యేక ఇన్సూరెన్స్, ప్రధానమంత్రి సురక్ష యోజ న, ప్రధా నమంత్రి జీవనజ్యోతి, ఇతర పొదుపు పథకాల గురించి మహిళలకు అవవాహ న కల్పించారు. కార్యక్రమంలో అంగన్ వాడీ సూపర్‌వైజర్లు, టీచర్లు, ఆయాలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

విద్యుత్ షాక్‌తో యువకుడి మృతి

బేస్తవారిపేట, మేజ ర్‌న్యూస్: మండల ంలోని ఎంపీ చెరు వు గ్రామంలో గురు వారం విషాదం చో టుచేసుకుంది. విద్యుత్ స్తంభంపై వీధి దీపాలు బిగిస్తుండగా ప్రమాదవ శాత్తు కరెంట్ షాక్ తగిలి మీనిగ వెంక టరమణ అనే యువకుడు విద్యుత్ స్తంభంపై నుంచి కింద పడ్డాడు. వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడు జేబీకే పురం గ్రామానికి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు.

కుందేరుకు పూర్వవైభవం రానుందా?

మొదటి పేజీ తరువాయి సముద్రంలోకి పోతుంది. దీంతో వరద ప్రదాయనిగా కూడా కుందేరును పిలుస్తారు.

ఆది నుంచి అడ్డగోలుగా అక్రమణలు

సహజంగా ఊరు చివర ఉండాల్సిన ఇటువంటి వాగులు ఏకంగా పట్టణం మధ్యలో ప్రవహిస్తుండడంతో ఇంకేముంది కబ్జాదారులకు కుందేరు భూమి ఒక వరంగా మారింది. భూములు విలువ క్రమేపి పెరుగుతూ ఉండటంతో కుందేరు వాగులో కూడా అక్రమనలు విపరీతంగా పెరిగిపోయాయి. ముఖ్యంగా చీరాల, వేటపాలెం, చినగంజాం ప్రాంతాల్లో వివిధ నిర్మాణాలు, బిల్డింగులు, రొయ్యలు చెరువులతో పాటు సాగు భూములుగా మార్చుకొని కుందేరు కాలువ భూములను ఇష్టానుసారంగా బడాబాబులు కబ్జా చేశారు. దీంతో 400 మీటర్ల విస్తీర్ణంలో ప్రవహించాల్సిన కాలువ ప్రవాహం నేడు 10 మీటర్ల కూడా లేకపోవడం చూస్తుంటే అక్రమణలు ఏ విధంగా జరిగాయో ఇట్లే అర్థమవుతుంది.

ప్రక్షాళనపై యంత్రాంగం దృష్టి

అంతరించి పోతున్న కుందేరు వాగుతో నేడు జిల్లాలోని అనేకపట్టణ, గ్రామాలు వరద ముంపుకు గురవుతున్నాయి. కుందేరు వాగు పరిస్థితిని గమనించిన ప్రస్తుత సీఎం నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమ యం లో చీరాల వచ్చి ప్రజలకు హామీ కూడా ఇచ్చారు. బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి నేతృత్వంలో రెవెన్యూ అధికారులు కుందేరు అక్రమణల తొలగింపుపై చర్యలు మొదలు పెట్టారు. ఈ క్రమంలో కుందేరు ప్రక్షాళన పై అధికారులు ముందడుగు వేయటంపై బాపట్ల జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అక్రమణలు తొలగించి.. పేదలకు ఇళ్ల స్థలాలివ్వాలి:
శీలం రవికుమార్, సామాజిక కార్యకర్త, చీరాల

నా పేరు శీలం రవికుమార్ నేను ఒక సామాజిక కార్యకర్తని. అయితే చీరాలలో ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా కుందేరు కాలువను ఆధునికరించి.. మిగుల భూమిలో పేదలకు ఇళ్ల పట్టాలు అందజేయాలి. వాస్తవానికి అధికారులు సరిగ్గా దృష్టి పెడితే ఒక్క చీరాలలోనే కుందేరు భూమిలో వెయ్యి మందికి ఇళ్ల స్థలాలు కేటాయించవచ్చు. ముఖ్యంగా అక్రమణలు తొలగింపు చర్యల్లో ఎటువంటి పక్షపాత దొరణి చూపరాదు. ఏదీ ఏమైనా కుందేరు అక్రమణల ప్రక్షాలనపై ఈ ప్రభుత్వం ఓ అడుగు ముందుకు వేయడం చాలా అభినందించదగిన విషయం.

70 శాతం కుందేరు భూమి అక్రమణకు గురైంది:
ఎన్.బాబురావు, ప్రజాసంఘాల నాయకుడు

నాపేరు ఎన్.బాబురావు ప్రజల సమస్యల పరి స్కారం కోసం పనిచేస్తుంటాను. బాపట్ల నుంచి చిన గంజాం వరకు సుమారు 15 వందల ఎకరాల్లో కుందేరు కాలువ ఉంది. అయితే ఇది ప్రస్తుతం 70 శాతం వరకు అక్రమణకు గురైంది.కుందేరు అక్రమణల తొలగింపుపై పాలకుల ఇస్తున్న హామీలు గాల్లో కలిసిపోతున్నాయి. మరీ ముఖ్యంగా చెప్పాలంటే రాజకీయ అండదండలతోనే అక్రమాణలు జరుగుతున్నట్లు అర్థమౌతుంది. కూటమి ప్రభుత్వంలో అధికారులు కుందేరు అక్రమణలు తొలగింపుపై ఓ అడుగు ముందుకు వేయడం హర్షించదగిన విషయం. అక్రమాణలు తొలగిస్తే కుందేరుకు పూర్వ వైభవం వస్తుంది.

రైతులకు మేలైన యాజమాన్య పద్ధతులపై అవగాహన



పెద్దదోర్నాల, మేజర్న్యూస్: మండలంలోని చిలకచర్ల గ్రామంలో వ్యవసాయ శాఖ వారు జిఏపి పొలం బడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ మొక్కజొన్న పంటను సందర్శించి రైతులకు మేలైన యాజమాన్య పద్ధతుల గురించి తెలియజేశారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి వచ్చే లాగా పురుగు మందుల వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయం ద్వారా కాషాయాలు వాడాలని, అలాగే వేప నూనె సంబందించిన మందులను పిచికారీ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.ఎస్.ఏ సద్రాక్ బాబు, రైతులు పాల్గొన్నారు.

కోనేరు అభివృద్ధికి ఉపాధి నిధులు

తాళ్లూరు, మేజర్న్యూస్: జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గుంటి గంగ భవాని వారి ఆలయం సమీపంలో గల కోనేరు అభివృద్ధికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని డ్రామా ప్రాజెక్ట్ డైరెక్టర్ జోసెఫ్ కుమార్ తెలిపారు. గురువారం ఆయన గుంటి గంగభవాని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కోనేరు ప్రాంతాన్ని పరిశీలించి అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట ఆలయ చైర్మన్ కొసన గురుబ్రహ్మం, ఏపీడి లలిత కుమారి, ఏపీవో సిబ్బంది ఉన్నారు.

రీసెర్వేపై రైతులు అభ్యంతరాలు తెలియజేయవచ్చు

తాళ్లూరు, మేజర్న్యూస్: గ్రామాలలో చేపడుతున్న రీ సర్వే పట్ల రైతులకు ఎలాంటి అభ్యంతరాలు ఉన్న తెలియజేయవచ్చని తాసిల్దార్ కే.సంజీవరావు అన్నారు. మండలంలోని రామభద్రపురంలో పూర్తయిన రీ సర్వే కార్యక్రమాన్ని ఆయన గురువారం పరిశీలించారు. సందర్భంగా రైతులతో మాట్లాడుతూ నిష్పక్షపాతంగా రీ సర్వే పూర్తి చేసిన సిబ్బందిని ఆయన అభినందించారు. రైతులకు రీ సర్వేలో ఎలాంటి సమస్యలు ఉన్న అభ్యంతరాలు ఉన్న తక్షణమే తమ దృష్టికి తీసుకువస్తే సకాలంలో పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో రీసర్వే డిటి ప్రశాంత్, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

జిల్లాలో కాంగ్రెస్ బలోపేతమే మన లక్ష్యం: షేక్ సైదా
– మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు నియామకం

ఒంగోలు, మేజర్న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటి అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి ఆమోదం మేరకు ప్రకాశం జిల్లాలోని వివిధ మండల, పట్టణ పార్టీ అధ్యక్షులను డిసిసి అధ్యక్షులు షేక్ సైదా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రకటించారు. షర్మిలా రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తేవడానికి సమిష్టిగా కృషి చేస్తాము అని పేర్కొన్నారు. జిల్లా ప్రజల ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటం చేయాలి అని ఈ సందర్భంగా నూతన మండల, పట్టణ అధ్యక్షులను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల కాంగ్రెస్ కమిటీ చైర్మన్ మరియు దర్శి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త కైపు వెంకట కృష్ణా రెడ్డి, సంతనూతలపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త పాలపర్తి విజేష్‌రాజ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మన్నం ప్రసన్న రాజు, జిల్లా పార్టీ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ రసూల్, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి తెలగతోటి సుధీర్ వర్మ, జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి వడ్డు సతీష్, పొదిలి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొట్టు వరప్రసాద్ జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు ఈమని కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

భూ కబ్జాదారుడు బంకా చిరంజీవిని అరెస్టు చేయాలి
– మీడియాతో ప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ

ఒంగోలు, మేజర్న్యూస్ : భూ కబ్జాదారుడు బంకా చిరంజీవిపై విచారణ జరిపి అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం అధ్యక్షులు కోమటిగుంట వెంకటేశ్వర్లు, సంఘ సభ్యులు పూల శ్రీనివాసరావు, గోసు సుబ్బరాయుడు జిల్లా ఉన్నతాధికారులను కోరారు. గురువారం పత్రికా ప్రకటన ద్వారా సంబంధిత పూర్తి వివరాలను తెలియజేశారు. మాకు బంకా చిరంజీవి, వారి కుటుంబ సభ్యుల నుండి ప్రాణ హాని ఉందని, మాకు రక్షణ కల్పించి, భూకబ్జాదారులను అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోమటి వెంకటేశ్వర్లు, పూల శ్రీనివాసరావు, గోసు సుబ్బా రాయుడు జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేశారు.

దగ్గుబాటి పుస్తకావిష్కరణలో మండల వాసులు

మద్దిపాడు, మేజర్న్యూస్: విశాఖపట్నంలో గురువారం జరిగిన ప్రపంచ చరిత్ర పుస్తక ఆవిష్కరణకు దగ్గుబాటి వెంకటేశ్వరరావుకు అత్యంత సన్నిహితులైన మండల వాసులు పాల్గొన్నారు. ఎన్టీఆర్ పెద్దల్లుడు, రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి భర్త డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు రచించిన ప్రపంచ చరిత్ర పుస్తకం ఆవిష్కరణ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా జరిగింది. వైజాగ్‌లోని గీతం యూనివర్సిటీలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు లాంటి హేమాహేమీలు పాల్గొన్న ఈ కార్యక్రమంలో మద్దిపాడు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ ఉప్పుగుండూరు నాగేశ్వరరావు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు గట్టినేని అయ్యన్న పాల్గొని దగ్గుబాటి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

భూపరిహారం అందించి ఆదుకోవాలి

మొదటి పేజీ తరువాయి మారిందన్నారు. అదే విధంగా బెంగళూర్ - విజయవాడ గ్రీన్ ఫీల్డ్ హైవే 5.4జిలో గుంత చెన్నంపల్లి గ్రామంలో కూడ ఇదేవిధంగా రైతులకు పరిహారం ఇవ్వకుండా అధికారుల నిర్లక్ష్యం వల్ల అక్కడ కూడ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి ఆటంకం ఏర్పడిందన్నారు. అలాగే ఏర్పేడు - హైదారాబాద్ 565 హైవే బైపాస్ రోడ్డు 2014లో టెండర్ పిలవడం జరిగిందని ఇక్కడ కూడా పట్టదారులకు భూపరిహారం చెల్లించక పోవడం వలన అక్కడ కూడా ఇదే పరిస్థితి ఏర్పడిందన్నారు. అదే విధంగా ఊళ్ళపాలెం- వేములపాడు రోడ్డు 2021లో టెండర్ పిలిచారు కానీ ఇంత వరకు భూ సేకరణ చేపట్టలేదని తిరిగి కొన్ని సంవత్సరాల తరువాత నిర్మాణం చేపట్టేం దుకు వచ్చిన కాంట్రాక్టర్ ముందుకురాగా భూ పరిహారం అందించన కారణంగా పట్టాదారులు రోడ్డు నిర్మాణ పనులకు అంగీకారం తెలుపలేదన్నారు. నడికుడి - శ్రీ కాళహస్తి రైలు మార్గంలో కనిగిరి మండలం పేరంగుడిపల్లి వద్ద ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టేందుకు అక్కడ ఏడు గృహాలు ఏర్పాటు చేసుకొని ఉన్నా వారికి ఆ రెవెన్యూ అధికారులు ఎలాంటి నిర్మాణాలు లేవు అని ప్రభుత్వానికి సరియైన నివేదిక ఇవ్వక పోవడంతో భూపరిహారం చెల్లించని కారణం గా కాలనీ వాసులు ఖాళీ చేయక పోవడంతో పనులకు ఆటంకం ఏర్పడిందని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.

రైతులకు న్యాయం చేయకపోతే కనిగిరి నియోజకవర్గంలో హైవే నిర్మాణ పనులు అన్నీ ఆగిపోయే పరిస్థితి ఏర్పడుతుంది. రెవెన్యూ మంత్రి చొరవ తీసుకొని న్యాయం చేయాలని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి కోరారు.

మూడు పెగ్గులు ... ఆరు గ్లాసులు

పామూరులో 'బెల్ట్' ఫుల్ – వైన్ షాపుల నుంచి మద్యం సరఫరా

ఎక్కడ చూసినా బెల్ట్ షాపులే – ప్రతి చోట కనీసం 2,3 బెల్ట్ షాపులు

కన్నెత్తి చూడని అధికారులు

పామూరు, మేజర్న్యూస్: పల్లెల్లో మద్యం ఏరులై పారుతుంది. మద్యం గొలుసు దుకాణాల నిర్వహణపై నిషేధం ఉన్నప్పటికీ మండలంలోని గ్రామాల్లో యదేచ్ఛగా కొనసాగుతున్నాయి. అధికారులు చెప్పే మాటలన్నీ నీట మూటలేనని వాస్తవం లేదని చెప్పడానికి సాక్ష్యం. గ్రామాలలో ప్రతిచోట కనిపిస్తున్న బెల్ట్ షాపులే. కొందరు నాయకుల అండదండలతో మూడు పెగ్గులు ఆరు గ్లాసులుగా ఈ వ్యవహారం వర్ధిల్లుతుందన్న విమర్శలు ఉన్నాయి.బెల్ట్ షాపుల్లో 50 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారు. బెల్ట్ షాపులను నియంత్రించడంలో అధికారులు విపలం అవుతున్నారు. ప్రభుత్వం వైన్ షాపులకు అనుమతిచ్చిన తరువాత కొన్ని రోజులు పోలీసులు, ఎక్సైజ్ అధికారులు హడావుడి చేసి పలు కేసులు నమోదు చేశారు. ప్రస్తుతం వాటిపై కన్నెత్తి చూడటం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మండలంలోని గ్రామాల్లో బెల్ట్ షాప్ లపై దృష్టి సారించి బెల్ట్ షాపులు లేకుండా చేయాలని పలువురు కోరుతున్నారు.

పొలాల్లో చెలరేగుతున్న మంటలు

- లక్షల మేర రైతులకు నష్టం
- కాలిపోయిన మోటార్లు, పానెల్ బోర్డులు, విద్యుత్ వైర్లు, మోటార్ పైపులు
- ఎకరాల్లో కంది కర్ర దగ్ధం

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తర్లుపాడు ఈత చెట్లు వాగు సమీపంలోని పొలాల్లో గురువారం వ్యాపించిన మంటలు చెలరేగాయి. దాదాపు 30 ఎకరాల్లో కోసి కుప్పలు వేసిన కందికర్ర దగ్ధమైంది. మూడు మోటార్లు, నీటి పైపులు, విద్యుత్ వైర్లు అగ్నికి ఆహుతయ్యాయి. 40 50 ఎకరాల్లో బీడ్లలోని ఎండుగడ్డి దగ్ధమైంది. గొర్రెలు, మేకలు, పశువులు మేపుకునే గడ్డి దగ్ధమవడంతో పశు కాపరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు చేతికింది వచ్చిన కంది పంట, పొలం సాగు చేసుకునే నీటి మోటార్లు, పైపులు, విద్యుత్ వైర్ మంటలకు ఆహుతి కావడంతో, లక్షలు నష్టం వస్తుందని రైతులు లబోదిబోమంటున్నారు. రైతులు సంబంధిత ఫైర్ స్టేషన్‌కి ఫోన్ చేసినప్పటికీ, ఫైర్ ఇంజన్ ఆలస్యంగా రావడంతో మంటలు చుట్టూ పంట పొలాల్లో వ్యాప్తి చెందుతున్నాయి. ప్రస్తుతం ఫైర్ ఇంజన్ సిబ్బంది మంటలను అదుపు చేసే క్రమంలో ఉన్నారు. ఇంకా కొంతమేర పంట పొలాలు దగ్ధమే అవకాశం ఉంది.

జనసేన పార్టీ కార్యాలయానికి 'భూమి పూజ'

వేటపాలెం, మండలంలోని బైపాస్ రోడ్డు శ్రీలక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య దేవస్థానం సమీపం నందు గురువారం ఉదయం 9:30 గంటలకు కాపు కన్వీనర్, జనసేన రాష్ట్ర కార్యదర్శి ఆమంచి స్వాములు చేతుల మీదుగా చీరాల నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయం కొరకు ఉమ్మడి ప్రభుత్వ నాయకుల సమక్షంలో ఆమంచి స్వాముల సొంత స్థలంలో భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్వాములు మాట్లాడుతూ రాష్ట్రానికి రాజధాని ఎంత ముఖ్యమో, పార్టీకి కార్యాలయం అంతే ముఖ్యమని ఇక నుండి చీరాలలో జనసేన పార్టీకి సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి ఈ కార్యాలయం ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ బాపట్ల పార్లమెంట్ ఇంచార్జ్ వడ్డాణం మార్కండేయులు, రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, ఒంగోలు జనసేన పార్టీ కార్పొరేటర్ మునగ రమేష్, బాపట్ల పార్లమెంట్ అసెంబ్లీ నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జిలు, పర్చూరు పెదపూడి విజయ్ కుమార్ జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎస్సీ (మాల)కార్పొరేషన్ చైర్మన్, సంతనూతలపాడు కందుకూరి బాబు, బాపట్ల శివన్నారాయణ, రేపల్లె భాస్కర రావు, వేమూరు ఇక్కుర్తి శ్రీనివాసరావు, చీరాల గూడూరు శివరాం ప్రసాద్, జనసేన పార్టీ వేటపాలెం మండల అధ్యక్షులు ఉగ్గిరాల మార్కండేయులు, హనుమకొండ కిషోర్, ఆమంచి రాజేంద్ర, కొండపల్లి వెంకటేశ్వర్లు, లక్కాకుల నాగేశ్వరరావు, సోమిశెట్టి కిరణ్, పాలవలస శ్రీనివాస్, తోట కోటేశ్వరి, వీరమ్మ, జ్యోతి, భారీ సంఖ్యలో వీర మహిళలు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్లపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్ద దోర్నాలలోని సోషల్ వెల్ఫేర్ హాస్టల్, బీసీ వెల్ఫేర్ హాస్టళ్లను ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు తనిఖీ చేశారు. హాస్టల్లో మరమ్మత్తుల పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్ల అభివృద్ధి, విద్యార్థులకు మెరుగైన బోధన, వారి ఆరోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్‌లో జరుగుతున్న మరమ్మతు పనులను పరిశీలించారు. అనంతరం సంక్షేమ హాస్టల్స్‌లో ఉంటున్న విద్యార్థులు మంచిగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశయమన్నారు. అందుకోసమే చరిత్రలో ఎన్నడూ లేని విధంగా హాస్టళ్ల మరమ్మతులకు రెండు హాస్టళ్లకు 30 లక్షలతో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ఈ సందర్భంగా హాస్టల్‌లోని వసతిగదులు, మరుగుదొడ్లు, వంటశాలను పరిశీలించారు. పనులలో నాణ్యత తగ్గకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. విద్యార్థినిలతో ముచ్చటించారు. హాస్టల్లో ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని నాణ్యమైన భోజనం ప్రతి ఒక్కరికి అందించాలని తెలిపారు. విద్యార్థులకు ఏ సమస్య వచ్చిన పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఏరువా మల్లికార్జునరెడ్డి, బట్టు సుధాకర్ రెడ్డి, మైనార్టీ నాయకులు ఎస్కే మాబు, ఈదర మల్లయ్య, కొప్పుల సుబ్బారెడ్డి, ఎస్కే మంజూరు, అమ్మిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, అమ్మిరెడ్డి మల్లారెడ్డి, శివారెడ్డి, నల్లగుంట్ల మాజీ సర్పంచ్ రామకృష్ణ, శేఖర్ బాబు పాల్గొన్నారు.

మొసలి సంచారంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

అటవీ శాఖ అధికారి రమేష్

అద్దంకి, మేజర్‌న్యూస్: ముసలి సంచారం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ బీటు అధికారి రమేష్ అన్నారు. పట్టణ శివారు గుండ్లకమ్మ సమీపంలో వారం రోజుల క్రితం స్థానికులు ముసలి కదలికల్ని గుర్తించారు. ఆమేరకు అటవీశాఖ అధికారుల దృష్టికి తీసుకుపోగా గురువారం ఆయా ప్రాంతాలను పరిశీలించారు.'భవనాశి నుంచి గుండ్లకమ్మ ఊటబావులకు మంచినీటి సరఫరా జరిగే కాలువలో మొసలిని గుర్తించినట్లు స్థానికులు సుధీర్ అటవీశాఖ అధికారులకు వివరించారు. అయితే గురువారం నాటి పరిశీలనలో ముసలి ఆనవాళ్లు లేకపోవడంతో గాలించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పొలాలకు వెళ్లే వారు అన్ని రకాల జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎలాంటి అనుమానం కలిగినా కదలికల్ని గుర్తించినా వెంటనే ఫోటో తీయాలని కోరారు. అవసరమైతే శ్రీశైలం నుంచి రిస్క్యూ సిబ్బందిని పిలపించి గాలింపు చర్యలు చేపడతామన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి భట్టిప్రోలు మండలం కొనేటిపురం గ్రామానికి చెందిన జంపని శ్రీనివాస రావు మరియు ఆళ్ళమూడి గ్రామానికి చెందిన రాజులపాటి నాంచారయ్య, ఐలవరం గ్రామానికి చెందిన బట్టు కమల లు అనారోగ్య సమస్యలతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేఇంచుసుకున్నారు.చికిత్స కోసం అయిన బిల్లులను వేమూరు నియోజకవర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎంఆర్ఎఫ్ కార్యాలయానికి పంపించారు.తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కుల రూపంలో జంపని శ్రీనివాసరావు కు రూ 1,02,400 లు రాజులపాటి నాంచారయ్య కు రూ 52,682 లుబట్టు కమల కు రూ 23,920 లు మొత్తం రూ 1,79,002 లు మంజూరు చేసి ఉన్నారు.మంజూరు అయిన మొత్తాన్ని వారికి,వారి కుటుంబ సభ్యులకు చెక్కుల రూపం లో శాసనసభ్యులు ఆనందబాబు గురువారం అందించారు.

మహిళా సాధికారత ఉత్సవాల్లో విద్యార్థినులకు ఓపెన్ హౌస్

బాపట్ల, మేజర్‌న్యూస్: సమాజ అభివృద్ధిలో మహిళా పాత్ర అత్యంత కీలకమైనదని అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా జారీ చేసిన ఉత్తర్వుల మేరకు జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాలతో జిల్లా పోలీస్ అధికారులు గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ ఆవరణలో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. మహిళా పోలీస్ అధికారులు, విద్యార్థినిలతో కలిసి అడిషనల్ ఎస్పీ రిబ్బన్ కత్తిరించి ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్వయంగా డ్రోన్ ఎగురవేసి డ్రోన్ పనిచేసే విధానం, పోలీస్ శాఖకు ఏవిధంగా ఉపయోగపడుతుంది అను విషయాల గురించి విద్యార్థులకు వివరించారు. ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని తిలకించేందుకు వివిధ పాఠశాలల, కళాశాలల నుండి విచ్చేసిన విద్యార్థినులతో అడిషనల్ ఎస్పీ ఇతర పోలీసు అధికారులు మమేకమై మహిళలకు రక్షణ, భద్రత కల్పించేందుకు పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలు, అత్యవసర పరిస్థితులలో సంప్రదించవలసిన బాలబాలికలకు సంబంధించిన సమస్యలకు చైల్డ్ హెల్ప్ లైన్:1098, మహిళలకు సంబందించిన సమస్యలకు ఉమెన్ హెల్ప్ లైన్:181, పోలీస్ శాఖను సంప్రదించేందుకు పోలీస్ హెల్ప్ లైన్:112, సైబర్ నేరాలకు గురైతే సంప్రదించవలసిన సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్:1930 ల గురించి, విధి నిర్వహణలో పోలీసులు వినియోగిస్తున్న వివిధ రకాల ఆయుధాలు, తుపాకులు, బాంబ్ డిస్పోజల్స్ పరికరాలు, పోలీసు డాగ్స్, డ్రోన్స్, సాంకేతికత, బాడీ వోర్న్ కెమెరాలు, కమ్యూనికేషన్ విభాగాల్లో వినియోగిస్తున్న ఇక్విప్మెంట్ గురించి, నేర స్థల పరిశీలనలో క్లూస్ టీం ఆధారాలు, ఫింగర్ ప్రింట్స్ సేకరించడాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు, ఏఆర్ డిఎస్పీ విజయ సారధి, అడ్మిన్ ఆర్.ఐ మౌలుద్దీన్, మహిళా పీఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్.బి ఇన్స్పెక్టర్ నారాయణ, బాపట్ల పట్టణ, రూరల్, రూరల్ సర్కిల్ సిఐ లు రాంబాబు, శ్రీనివాసరావు, హరికృష్ణ ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, బాపట్ల పట్టణం లోని పలు పాఠశాలల, కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

2వ రోజు మహిళా ఉద్యోగులకు ఆటలపోటీలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ దినోత్సవ వేడుకలలో భాగంగా ఎపి యన్‌జిఓ అసోసియేషన్ ప్రకాశం జిల్లా మహిళా విభాగం ఆధ్వర్యంలో 2వ రోజు మహిళా ఉద్యోగినులకు నిర్వహించిన ఆటలపోటీలలో జిల్లా నలుమూలల నుండి ఉద్యోగినులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యన్.జి.ఓ హోమ్‌లో జరిగిన పాటల పోటీలు, స్కిప్పింగ్, ఓల్డ్ రిమ్స్‌లో టెన్నికాయిడ్, మ్యూజికల్ చైర్స్ ఫైనల్స్ నిర్వహించారు. పాటల పోటీలను జిల్లా మహిళా విభాగం చైర్మెన్ కె.కోటేశ్వ రమ్మ, కన్వీనర్ సి.హెచ్.శిరీష, జిల్లా కోచైర్మెన్ భారతి, ఒంగోలు చైర్మెన్ జ్యోతిలు, యస్.డి.షమ్మి, సునిలా కుమారి తదితరులు నీర్వాహకులుగా వ్యవహరించగా స్కిప్పింగ్ పోటీలకు మహిళా విభాగం నాయకులు ఐ.అరుణ ప్రణతి, యస్. గాలెమ్మ, కె.రాజేశ్వరి నిర్వాహ కులుగా వ్యవహరించగా టెన్నికాయిట్ ఆటల పోటీలకు డి.జయమ్మ, యస్.స్వర్ణలత జిల్లా కోశాధికారి కె.శివకు మార్, కార్యనిర్వహక కార్యదర్శి బి. ఏడుకొండలు నిర్వహించగా కార్యక్రమా న్ని ఎపి యన్‌జిఓ అసోసి యేషన్ జిల్లా అధ్యక్షులు కె.శరత్ బాబు, జిల్లా కార్య దర్శి ఆర్.సి.హెచ్.కృష్ణా రెడ్డి పర్యవేక్షించగా ఒంగోలు పట్టణ అధ్యక్షులు కొత్తపల్లి మంజేష్, కార్యదర్శి షేక్ మగ్దుమ్ షరీఫ్, జిల్లా ఉపాధ్యక్షులు బి.కృష్ణ కిషోర్, రామాంజనేయులు, జిల్లా సంయుక్త కార్యదర్శులు ప్రసన్నాంజనేయ రాజు, కిరణ్, విజయ్ మహిళా విభాగం నాయుకులు రత్న రాణి, నారాయణమ్మ, అంజనా దేవి, కృష్ణ వేణి, కవిత, తుల సీ, మల్లిక తదితరులు పాల్గొ న్నారు. గెలుపొందిన క్రీడాకారులకు ఈనెల 7వ తేది శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు యన్.జి.ఓ హోమ్ లో జరిగే అంత ర్జాతీయ దినోత్సవ వేడకల సభలో బహుమతి ప్రదానం జరుగు ను. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథు లుగా ఒంగోలు శాసన సభ్యులు దామ చర్ల జనార్దన రావు, విశిష్ట అతి థులుగా జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సరియా, ఏఆర్ దామోదర్, రిమ్స్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డా.టి. జమున, ఉప రవాణా కమిష నర్ ఆర్.సుశీల, పర్యవే క్షక ఇంజ నీర్ డి.వరలక్ష్మి, గౌరవ అతిథులు గా దామ చర్ల నాగ సత్యలత, జిల్లా యన్‌జిఓ అసోసియే షన్ అధ్యక్షులు కె.శరత్ బాబు, కార్యదర్శి ఆర్.సి.హెచ్. కృష్ణారెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం కన్వీనర్ పి.మాధవి తదితరులు పాల్గొంటారని జిల్లా మహిళా విభాగం చైర్మె న్ కె.కోటేశ్వరమ్మ, కన్వీనర్ సిహెచ్ శిరీషలు తెలియజే శారు.

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా కోటి రెడ్డి

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పసుపుగల్లు గ్రామానికి చెందిన మారం కోటిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రెండో సారి మండల అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించినందుకు మండలంలోని కాంగ్రెస్ నాయకులు పలువురు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ దర్శి ఇన్చార్జి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అసంఘటిత కార్మికుల చైర్మన్ కైపు వెంకటకృష్ణారెడ్డికి మారం కోటిరెడ్డి ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల రెడ్డికి అదేవిధంగా జిల్లా ఇన్చార్జి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులకి ధన్యవాదాలు తెలిపారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలకు అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

నా జీవితం నిర్మామహేశ్వరస్వామికి అంకితం

ఎమ్మెల్యే కందుల సహకారంతో శివాలయాన్ని అభివృద్ధి చేస్తా

తెప్పోత్సవం నిర్వహించేందుకు ఎమ్మెల్యే కందుల, విగ్నేష్‌రెడ్డిల సహకారం మరువలేనిది

శివాలయం ప్రతిపాదిత చైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య

పొదిలి, మేజర్‌న్యూస్: నాజీవితం నిర్మామ హేశ్వరస్వామికి అంకితమని శివాలయం ప్రతి పాదత చైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య అన్నారు. శివాలయం ప్రతిపాదిత చైర్మన్గా నియ మితులైన ఒగ్గు వెంకటరామయ్య గురువారం మేజర్‌న్యూస్ తో మాట్లాడారు.దక్షణ కాశిగా పేరుగాంచిన నిర్మాణశ్వర స్వామి ఆలయ చైర్మన్ గా తనపై ఎంతో నమ్మకంతో మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణ రెడ్డి నియ మించడం ఆనందంగా ఉందన్నారు. పార్వతీ సమేత నిర్మామహేశ్వరస్వామికి సేవ చేసు కుంటూ, జీవితాంతం మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి కుటుంబానికి రుణపడి ఉంటానన్నారు. ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి సహకారంతో శివాలయాన్ని సర్వాంగ సుంద రంగా తీర్చి దిద్దుతానని హామీ ఇచ్చారు. శివాల యానికి అనునిత్యం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కులకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయి స్తానని చెప్పారు. శివాలయానికి అనుసంధానమైన వాసవి షాపింగ్ కాంప్లెక్స్‌లోని కోనేరులో తొలిసారిగా తెప్పోత్సవం నిర్వహించేందుకు ఏర్పాట్లను, నాయకుల సహకారంతో పూర్తి చేస్తున్నామని చెప్పారు. అందుకు మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి అందిస్తున్న సహకారం మరువలేనిది అన్నారు. తెప్పోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తనయుడు, యువ నాయకుడు కందుల విగ్నేష్ రెడ్డి అమెరికా నుండి తనకు అనునిత్యం ఫోన్ ద్వారా తగు సూచనలు, సలహాలు ఇస్తున్నారని చెప్పారు. త్వరలోనే అందరి సహకారంతో అత్యంత వైభవంగా తెప్పో త్సవం నిర్వహించడం జరుగుతుందని పేర్కొ న్నారు. ఎమ్మెల్యే కందుల, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్, టిడిపి నాయకులు, అధికారులు సహకారంతో శివరాత్రి, పార్వతీ సమేత నిర్మామేశ్వర స్వామి రథోత్సవ వేడుకలు విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. తనపై ఎంతో నమ్మకంతో శివాలయం చైర్మన్‌గా నియమించిన మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, అందుకు సహకరించిన టిడిపి నాయకులు, ఆర్యవైశ్య సంఘం నాయ కులు, పట్టణ ప్రజలకు ఒగ్గు వెంకటరామయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఏకేయూలో యూత్ పార్లమెంట్ పోస్టర్ ఆవిష్కరణ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : కేంద్ర యువజన సర్వీసులు, క్రీడల మంత్రిత్వ శాఖకు చెందిన ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు స్థానిక ఆంధ్ర కేసరి యూనివర్శిటీ పరిపాలనా భవనం ముందు ఉమ్మడి ప్రకాశం జిల్లా స్థాయి యూత్ పార్లమెంట్ పోస్టర్ ను ఏ.కే.యూ ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్ మూర్తి గురువారం లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాభివృద్ధిలో యువతీ యువకుల భాగస్వామ్యం ఎంతో అవసరమని, మారిన కాలానికి అనుగుణంగా యువత తమ మేధా సంపత్తితో భారతావనిని ప్రపంచం లోని అన్ని దేశాల కంటే ప్రతి రంగం లోనూ ముందుకు తీసుకొని వెళ్లాలని ఆయన అన్నారు. ముఖ్యంగా యువత యూత్ పార్లమెంట్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భవిష్యత్ లో ముందుకు సాగాలని, నేడు దేశానికి యువత అవసరం ఎంతో ఉందన్నారు. జిల్లాలోని యువత ఈ సదవకాశాన్ని వినియోగించుకొని దేశాభివృద్ధిలో పాలు పంచుకోవాలని ఏ.కే.యూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.హరిబాబు పేర్కొన్నారు. ఒక్క నిమిషం కాలం నిడివి కలిగిన "వాట్ డస్ వికసిత్ భారత్ మీన్ టూ యూ "అనే అంశం పైన వీడియో తీసి మార్చి 9వ తేదీ అర్ధరాత్రి 12 గంటల లోపు అప్లోడ్ చేయాలని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ యువతీ యువకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర కేసరి యూనివర్శిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజ మోహన్‌రావు, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్. నిర్మలా మణి, నెహ్రూ యువ కేంద్రం జిల్లా కో ఆర్డినేటర్ కమల్ షా, సహాయ ఆచార్యులు డాక్టర్ ఉబ్బా ఈత ముక్కల, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, ఏకేయూ బోధనేతర, సిబ్బంది పాల్గొన్నారు.

హాస్పిటల్ ప్రారంభోత్సవంలో గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ సాగర్

దర్శి, మేజర్‌న్యూస్: హాస్పిటల్ ప్రారంభో త్సవ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, టిడిపి యువనాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పాల్గొన్నారు. చిలకలూరిపేటలోని ప్రముఖ ప్రగతి నర్సింగ్ హోమ్‌లో డాక్టర్ సాహితి పిన్నింటి గైనకాలజిస్ట్ డిపార్ట్మెంట్‌ని, డాక్టర్ లింగా అప్పారావు యూరాలజీ డిపార్ట్మెంట్‌ని, రాష్ట్ర టిడిపి డాక్టర్స్ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వర రావు, దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, డాక్టర్‌లు, నాయకులు పాల్గొన్నారు.

భువనేశ్వరిని కలసిన తెలుగు యువత నాయకులు

దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి ఎన్.టి.ఆర్ ట్రస్టు చైర్మన్ నారా భువనేశ్వరిని తెలుగు యువత నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. విజయవాడలో ఎన్.టి.ఆర్ మెమొరియల్ ట్రస్ట్ భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో భువనేశ్వరి పాల్గొన్నారు. ఆమెను దర్శి నియోజకవర్గం తెలుగు యువత నాయకులు గుర్రం బాలకృష్ణ, గోగినేని బ్రహ్మం చౌదరి కలిశారు. భువనేశ్వరిని పూలమాల శాలువాతో సన్మానించారు.

బంగారు సాయిబాబా విగ్రహం బహుకరణ

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ శిరిడి సాయిబాబా దేవస్థానం నందు గురువారం బాబా ఆలయ ట్రెజరర్ ముచ్చర్ల ధర్మారావు, పద్మజ దంపతుల కుమారుడు ముచ్చర్ల కిరీటి (అమెరికా)4 లక్షల విలువ చేసే బంగారు సాయిబాబా ప్రతిమను ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు, దేవకి సుబ్రహ్మణ్యం, పెన్నా వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులకు అందజేశారు. స్వామివారికి రుద్రాభిషేకము,వెండి పూలతో అష్టోత్రము నిర్వహించారు. ఈ సంధర్భంగా బంగారం విగ్రహం అందజేసిన దాతలను కమిటీ వారు స్వామి వారి శేషవస్త్రాలతో సత్కరించారు. అనంతరం మధ్యాహ్న హారతి, అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వి.సి.రామశాస్త్రి, ఏసీ చెంచులు, ఊర్ల గురవయ్య, మండ్ల వెంకటేశ్వర్లు, వాగిచర్ల వెంకటేశ్వర్లు, తూము కృష్ణారెడ్డి, బొమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, ఆర్.పెద్దన్న పాల్గొన్నారు.

మహిళలకు సన్మానం

దర్శి, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖలలో పని చేస్తున్న మహిళా మణులను సన్మానించారు. ఐదు మండల ప్రభుత్వ కార్యాలయాల ప్రతిభావంతులైన మహిళా ఉద్యోగులను దర్శి ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక మండల అభివృద్ధి కార్యాలయం సమావేశం హాల్లో మహిళలను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో దర్శి ఎంపీపీ గోర్లపాటి సుధారాణి, ఎంఈఓ 2 బి.రమాదేవి, సిడిపిఓ సిహెచ్ భారతి, కెవికె శాస్త్రవేత్త మానస, జడ్పీ గర్ల్స్ హైస్కూల్ ఉత్తమటీచర్స్ అవార్డుగ్రహీత లక్ష్మీరాజ్యం, పద్మావతి, విజయ లక్ష్మి, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ జ్యోతి, అనురాధ, సుభాషిని, సునీతా లను ఘనంగా సన్మానించారు.. వీరితో పాటుగా ఆర్థిక సాధికారత సాధించిన వై నిర్మలను సన్మానించారు. ఈకార్యక్రమానికి ఎంపీడీవో కృష్ణమూర్తి, ఎంఈఓ-1 కె.రఘురామయ్య, సర్డ్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ రాజేశ్వరరావు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సమాజ అభివృద్ధిలో మహిళలు పాత్ర అనిర్వచనీయం: ఎస్పీ

పోలీస్ శాఖ 'జయహో మహిళా' ప్రత్యేక గీతం ఆవిష్కరణ

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈనెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జయహో మహిళా ప్రత్యేక గీతాన్ని గురువారం ఒంగోలులోని ఎన్టీఆర్ కళాక్షేత్రంలో జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆవిష్కరించారు. ఈ సాంగ్ చాలా అద్భుతంగా ఉందని ప్రజా గాయకుడు నూకతోటి శరత్‌బాబు, ఎడిటర్ షాన్‌లను ఎస్పీ ప్రశంసించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ పాటను మహిళలకు అంకితం చేస్తున్నామన్నారు. ఎస్పీ మాట్లాడుతూ మహిళలు మన సమాజంలో ఒక అంతర్భాగమని, వారు లేనిదే మన జీవితం అసంపూర్ణమని, మహిళలు మన కుటుంబా లకు, సమాజానికి వెన్నెముక వంటివారని, మహిళలు అన్ని రంగాలలో తమదైన ముద్ర వేస్తున్నారని, వారు రాజకీయాలు, వ్యాపారం, విద్య, శాస్త్ర సాంకేతిక రంగాలలో రాణిస్తున్నారన్నారు. ఈవ్ టీజింగ్, స్వీయ రక్షణ, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలపై డయల్ 100/112 సేవల గురించి అవగాహన కల్పిం చాలని మహిళా పోలీస్‌లకు సూచించారు.ప్రతి గ్రామంలోనూ సీసీ, డ్రోన్ కెమెరాల అవశ్యకత గురించి తెలియజేస్తూ మహిళ పోలీస్‌లు గ్రామ ప్రజలను వ్యాపారవేత్తలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో శాంతిభద్రతల ను నెలకొల్పడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కె. నాగేశ్వరరావు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ

అశోక్ బాబు, ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, కనిగిరి డిఎస్పీ పి. సాయి ఈశ్వర్ యశ్వంత్, సీఐలు, ఎస్సైలు, మహిళా పోలీస్‌లు, తదితరులు పాల్గొన్నారు.

పంటల్లో యాజమాన్య పద్ధతులు పాటించాలి: ఏడీఏ ఇ.వి.రమణ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రైతులు వేసిన పంటల్లో యాజమాన్య పద్ధతులు పాటిస్తే తెగుళ్లు నివారించి అధిక దిగుబడి సాధించవచ్చని కనిగిరి వ్యవసాయ సహాయ సంచాలకులు ఇ.వి.రమణ అన్నారు. గురువారం మండలంలోని రేగులచెలక గ్రామంలో గ్యాప్ పొలంబడి కార్యక్రమాన్ని ఏడీఏ పరిశీలించారు. ఈ సందర్భంగా వరి పంటను పరిశీలించి సమగ్ర పంట యాజమాన్య పద్ధతులు పాటించాలని దానివల్ల పంటలో తెగుళ్లు నివారించి అధికదిగుబడి సాధించ వచ్చునని అదేవిధంగా సూచించిన ఎరువులు పురుగు మందులు వాడాలని పిచికారీ చేసేటప్పుడు తగుజాగ్రత్తలు పాటించాలని తెలిపి పంటలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ ఇ.వి.రమణ, మండల వ్యవసాయ అధికారి బి.సంపత్ కుమార్, ఎంపిఇఓ పావలి శ్రీనివాసులు, హెల్త్ ఆఫీసర్ శైలజ, వ్యవసాయ సిబ్బంది చిరంజీవి, రైతులు పాల్గొన్నారు.

నర్సింగ్ విద్యార్థులకు సఖి వన్ స్టాప్ సెంటర్ పై అవగాహన

బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బాపట్ల పట్టణం రామకృష్ణాపురం ఫేర్లీ సునీల్ కుమార్ నర్సింగ్ కళాశాలలో నర్సింగ్ విద్యార్థులకు సఖి వన్ స్టాప్ సెంటర్ ముఖ్య ఉద్దేశం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన పేర్లి సునీల్ మాట్లాడుతూ సమాజంలో ఎవరైతే బాధిత మహిళలు ఉన్నారో వారు ఈ సఖి వన్ స్టాప్ సెంటర్ ద్వారా ఆశ్రయం పొంది, పోలీసు న్యాయ శాఖల ద్వారా న్యాయం పొందవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లీగల్ కౌన్సిలర్ శిరీష్, సైకో సోషల్ కౌన్సిలర్ బేబీ, సెంటర్ అడ్మినిస్ట్రేటర్ ఉషా రాణి, కళాశాల సిబంది సుష్మా, అంజమ్మ, వాసంతి, రత్నాకర్, నర్సింగ్ విద్యార్థినులు పాల్గొన్నారు.

ట్రాక్టర్‌ను ప్రారంభించిన ఎరిక్షన్

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని వై.చెర్లోపల్లి గ్రామ పంచాయతీకి స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా కేటాయించిన ట్రాక్టర్‌ను యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మేజర్ పంచాయతీ సెక్రెటరీ శివ కోటేశ్వరరావు, టీడీపీ మండల ఏరువా మల్లికార్జున్ రెడ్డి, జనసేన అధ్యక్షులు కేతి వెంకట మురళి, బట్టు సుధాకర్, ఎస్కే మాబు, ఎస్.కె.మంజూరు, సుబ్బరాయుడు, శేఖర్ బాబు, రామకృష్ణ, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కుల వృత్తి సంఘాలతో సమావేశం

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో బీసీ కార్పొరేషన్ ఆదరణ-3పై కుల వృత్తి సంఘాలతో ఎంపీడీఓ ఎం.నాసర్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఆధునిక పనిముట్లు, ఏ విధమైన పరికరాలు కావాలి అనే విషయాలపై మండల స్థాయి సమావేశం చర్చించారు. కార్యక్రమంలో పాల్గొన్న పంచాయతీ కార్యదర్శులు, కుల వృత్తి సంఘాలు, స్థానిక ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన ఏఎస్పీ

వేటపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో బండ్ల బాపయ్య హిందూ జూనియర్ కళాశాలను గురువారం బాపట్ల అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ స్వయంగా తనిఖీ చేసి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పరీక్ష కేంద్రాల చుట్టుపక్కల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి పరీక్ష కేంద్రాలలో ప్రశాంత వాతావరణంలో ఇంటర్మీడియట్ పరీక్షలు జరిగే విధంగా అధికారులు పటిష్ట మైన భద్రతా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షలు రాసేందుకు వచ్చే విద్యార్థులు పరీక్షా కేంద్రాలలో విధులు నిర్వహించడానికి వచ్చే సిబ్బందిని తప్ప ఇతరులను అనుమతించ వద్దని అధికారులకు తెలిపారు. ఎవరైనా పరీక్షా కేంద్రాల వద్ద అనుమనాస్పదంగా సంచరిస్తూ వుంటే వెంటనే వారిని విచారించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కళాశాలల చుట్టుపక్కల ప్రాంతాలలో తరచూ తనిఖీ చేస్తూ ఉండాలని అధికారులకు సూచించారు. పరీక్ష ప్రక్రియ సక్రమంగా జరిగేందుకు తగిన ముందస్తు భద్రత చర్యలు తీసుకున్నామన్నారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీతో పాటు వేటపాలెం ఎస్సై ఇతర అధికారులు సిబ్బంది ఉన్నారు.

తాగునీటి సమస్య, ఫ్లోరిన్ ప్రభావంపై కేంద్ర బృందం పర్యటన

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలో తాగునీటి సమస్య,ఫ్లోరిన్ ప్రభావితంపై జలజీవన్ మిషన్ అధ్వర్యంలో గురువారం కేంద్ర ప్రతినిధుల బృందం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన సి.ఎస్.పురం, ముండ్లపాడు తదితర గ్రామాల్లో జలజీవన్ మిషన్ కేంద్రప్రతినిధులు పర్యటించి తాగునీటి సమస్య లేకుండా నీటిఎద్దడి నివారణకు తీసుకోవలసిన చర్యలు గురించి అదేవిధంగా ఫ్లోరిన్ ప్రభావం గురించి స్థానికులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. తాగునీటికి సంభందించి నదీజలాలు వినియోగం గురించి ప్రజలను అడిగి తాగునీటి సమస్యల శాశ్వత పరిష్కారం లక్ష్యంగా జలజీవన్ మిషన్ పథకం కింద పనులు చేపట్టనున్నట్లు ప్రజలకు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో ఫ్లోరిన్ ప్రభావం తీవ్రత గురించి ఫ్లోరైడ్, కిడ్నీ బాధితుల వివరాలు నమోదు చేసుకుని ఫ్లోరిన్ సమస్య లేకుండా అధ్యయనం చేసి ఫ్లోరిన్ నుండి ప్రజలకు విముక్తి కలిగించేలా చర్యలు తీసుకుం టామని ఫ్లోరిన్,కిడ్నీ బాధితుల వివరాలు సేకరించి అనం తరం నీటి స్టోరేజ్ ట్యాంకులు,డీప్ బోర్లు,వాగులు,బావులు, నదీ జలాశయాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రతినిధుల బృందం ప్రవీణ్, సంతోష్, రామకృష్ణ, ఆర్‌డబ్ల్యుయస్ డిఇఇ విశ్వనాథరెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఇలు రమేష్,మోహనరావు,మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, సర్పంచ్ శ్రీరాంపద్మావతి, ఉపసర్పంచ్ పి.నరసయ్య, పంచాయతీ కార్యదర్శి బ్రహ్మానందరెడ్డి, మాజీ ఎంపిటిసి బండారు కొండమ్మ వెంకటరామయ్య, పలువురు ఫ్లోరైడ్ కిడ్నీ బాధితులు, స్థానికులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్షా సామగ్రి అందజేత

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గిద్దలూరు వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.అనురాధ అధ్యక్షతన పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష అట్టలు పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.అనురాధ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష అట్టలు పంపిణీ చేస్తున్న వనిత క్లబ్ ప్రెసిడెంట్ గర్రె సాహితిని వనిత క్లబ్ సెక్రటరీ ఆరవీటి రజినిని అభినందించారు. వాసవి వనితక్లబ్ ప్రెసిడెంట్ గర్రె సాహితి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో భయం లేకుండా ధైర్యంగా పరీక్షలు రాసి అత్యధిక మార్కులు సాధించాలి అని అన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చిన్ని ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటి అధ్యక్షుడు మాగులూరి శ్రీకాంత్ మాట్లాడుతూ పదవతరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో క్రమ శిక్షణ భయం లేకుండా ధైర్యంగా పరీక్షలు రాసి అత్యధిక మార్కులు సాధించి ట్రిపుల్ ఐటీలో సీటు సాధించాలి అని అన్నారు. గిద్దలూరు వనిత క్లబ్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో సేవా కార్యక్రమాలు చేస్తున్న వనిత క్లబ్ ప్రెసిడెంట్ గర్రె సాహితిని వనిత క్లబ్ సెక్రటరీ ఆరవీటి రజినిని అభినందించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.అనురాధ, చిన్ని ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటి అధ్యక్షుడు మాగులూరి శ్రీకాంత్, వనిత క్లబ్ ప్రెసిడెంట్ గర్రె సాహితి, వాసవి వనితక్లబ్ సెక్రటరీ ఆరవీటి రజిని, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పొగాకు బోర్డు ఇడి శ్రీధర్‌బాబుకు ఘన సన్మానం

టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పొగాకు బోర్డు వేలం కేంద్రంలో గురువారం పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్ బాబుకు పొగాకు బోర్డు సిబ్బంది ఘన సన్మానం చేశారు. గత ఏడు సంవత్సరాలుగా పొగాకు బోర్డులో వివిధ హోదాలలో పని చేసి బదిలీపై వెళుతున్న అద్దంకి శ్రీధర్ బాబుకు పొగాకు బోర్డు ఏఎస్ శ్రీనివాస రావు ఆధ్వర్యంలో పొగాకు బోర్డు సిబ్బంది, పొగాకు రైతులు అద్దంకి శ్రీధర్ బాబుకు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ పొగాకు రైతులకు సేవ చేసుకునే అవకాశం తనకు వచ్చినందుకు సంతోషంగా ఉందని తెలిపారు. గత నాలుగు సంవత్సరాలుగా పొగాకు రైతులకు మంచి ధరలు ఇప్పించడంలో పొగాకు బోర్డు కృషి చేసిందని తెలిపారు. తాను పనిచేసిన ఏడు సంవత్సరాల కాలంలో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొగాకు బోర్డు వైస్ చైర్మన్ బొడ్డపాటి బ్రహ్మయ్య, పొగాకు బోర్డు ప్రాంతీయ అధికారి ఎం.లక్ష్మణరావు, ప్రొడక్షన్ మేనేజర్ కె.వి.రామాంజనేయులు, పొగాకు రైతు సంఘం అధ్యక్షులు పోతుల నరసింహారావు, రైతు నాయకులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు, మక్కిన వెంకట్రావు, పొగాకు బోర్డు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మహిళలను ఆదర్శంగా తీసుకోవాలి

కొల్లూరు, మేజర్‌న్యూస్: మహిళలు అన్ని రంగాలలోనూ ముందుంటున్నారని రేపల్లె పోస్టల్ అసిస్టెంటు సూపరింటెండెంట్ ఏడుకొండలు అన్నారు. గురువారం కొల్లూరు పోస్ట్ ఆఫీస్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. మహిళలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం పోస్ట్ ఆఫీస్ కార్యాలయంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.

మహిళా సమస్యలపై బాలికలకు అవగాహన

వేటపాలెం, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో 6వ రోజు సందర్భంగా వేటపాలెం ఎస్ఐ ఎం.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ నందు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేటపాలెం జడ్పీహెచ్ స్కూల్ బాలికలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ స్టాఫ్ యొక్క విధులు మరియు మహి ళలు ఎలాంటి సమస్యల గురించి పోలీ స్ స్టేషన్‌కు వస్తారు మొదలగు వాటి గు రించి బాలికలకు అవగాహన కల్పించారు.

శ్రీవెంకటేశ్వరస్వామి ప్రతిష్ఠ, పూజలు ప్రారంభం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శీలంవారిపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానం విగ్రహ ప్రతిష్ఠ పూజలు గురువారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా వేదపండితులు, ఋగ్విత్తులు మంత్రోచ్చరణల మధ్య యజ్ఞశాల పూజలు ప్రారంభించి విష్వక్సేన పూజలు, పుణ్యాహవచనం, గణపతి పూజలు నిర్వహించి అనంతరం కలశ మండపారాధన ప్రవేశం చేశారు. అనంతరం ఉభయదాతలచే కంకణధార స్వీకరణ ఇతర పూజలు నిర్వహించి శిలావిగ్రహ, విమాన శిఖర, జీవధ్వజ, రాజగోపుర ప్రతిష్ఠ పూజలకు అంకురార్పణ చేశారు. ఈ కార్యక్రమంలో ఉభయదాతలు, పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

జనసేన ఆవిర్భావ దినోత్సవ గోడపత్రిక విడుదల

చుండూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: పిఠాపురం నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గంలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం జరపనున్న నేపథ్యంలో గురువారం గోడపత్రికలను ఆవిష్కరించినట్లు బాపట్ల జిల్లా సీనియర్ జనసేన నాయకులు ఇక్కుర్తి శ్రీనివాసరావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ నియోజకవర్గాల నుండి అధిక సంఖ్యలో జనసేన నాయకులు పిఠాపురంలో జరిగే సభలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.జనసేన నాయకులు ఆమంచి సోములు తన సొంత ఖర్చులతో జనసేన పార్టీ కార్యాలయ నూతన భవన నిర్మాణాన్ని చేపట్టిన ఆమంచి సోములు కు శ్రీనివాసరావు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయిలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

సహకార సంఘాల ద్వారా రైతులకు వ్యాపార లావాదేవీలకు రుణాలు

మద్దిపాడు, మేజర్‌న్యూస్ : నందిపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా రైతులకు వాణిజ్య వ్యాపారులకులావాదేవీలు నిర్వహించడానికి పట్టిష్టమైన చర్యలు చేపడుతున్నట్లు నందిపాడు సహకార సంఘం చైర్‌పర్సన్ శ్రీనివాసరావు తెలిపారు. గురువారం నందిపాడు సహకార సంఘం రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రావు మాట్లాడుతూ నందిపాడు సొసైటీ ద్వారా రైతులకు పంట రుణాలతో పాటు వాణిజ్య కార్య కలాపాలు చేపట్టడానికి చర్యలు తీసుకుంటామ న్నారు. బ్యాంకులో నగదు డిపాజిట్ చేసుకోవడానికి మెరుగైన సదుపాయాలు కల్పిస్తామన్నారు. పాత సభ్యత్వాలు కలిగిన వారు 330 రూపాయలు రుసుము కట్టి పదివేల రూపాయలు డిపాజిట్ చేసుకుంటే ఓటు హక్కు కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ ఆవులకు మెమొంటోను అందించిన సిఐ

పొదిలి, మేజర్‌న్యూస్ : పురాతన పోలీస్ స్టేషన్లను ఆధునికరించి నూతనములతో నిర్మించిన సర్కిల్ కార్యాలయాన్ని ఇటీవల జిల్లా ఎస్పీ ఏ అర్ దామోదర్ ప్రారంభించారు. ఆ కార్యక్రమంలో పాల్గొనలేక పోయిన ఓబులక్క పల్లి సర్పంచ్ ఆవుల వెంకట సుబ్బారెడ్డికి గురువారం సర్కిల్ కార్యాలయంలో సీఐ టి.వెంకటేశ్వర్లు మెమొంటోను అందజేశారు. నూతన హంగులతో నిర్మించిన సర్కిల్ కార్యాలయానికి తన వంతు సహకారం అందించిన సర్పంచ్ ఆవులు వెంకటసుబ్బారెడ్డిని సిఐ టి వెంకటేశ్వర్లు ప్రత్యేకంగా అభినందించారు.

వెనుకబడిన పిల్లల సామర్థ్యాలను మెరుగుపరచాలి

చీమకుర్తి, మేజర్‌న్యూస్: వెనుకబడిన పిల్లల సామర్థ్యాలను మెరుగుపరచాలని చీమకుర్తి మండల విద్యాశాఖ అధికారులు సూచించారు. గురువారం చీమకుర్తి మండలంలోని పి.నాయుడుపాలెం గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను చీమకుర్తి మండల విద్యాశాఖ అధికారులు శివాజీలు సందర్శించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలు బాగున్నాయని తెలిపారు. పాఠశాలకు సంబంధించిన అంశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సంపూర్ణ, ఉపాధ్యాయుడు బొంత దాసు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో ధర్నా

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత

చీమకుర్తి, మేజరన్యూస్: చీమకుర్తి మండలం బక్కిరెడ్డి పాలెం యానాది కాలనీకి చెందిన కోమరిగిరి వెంకటేశరమ్మ, చలంచర్ల దుర్గ, చెవూరి సుబ్బయమ్మ యానాది మహిళలును అదే గ్రామంకి చెందిన అగ్రకులస్థులు ఇస్తాలముడి సుబ్బులు, సుబ్బులు చెల్లలు ముగ్గురు 14వ తేదీ సాయంత్రం సమయం లో కారం పొడి పైట కొంగులలో పోసుకొని కర్రలు తీసుకొని యానాది సంఘంలో ఉన్న వారి కుటుంబం పై దాడి చేసి కొట్టినారని,.ఊరు వదిలి వెళ్ళాలి అని లేకపోతే చంపుతామని బెదిరించారు. ఈ నేపథ్యంలో యానాదులపై తప్పుడు పిర్యాదులు చేసిన అగ్ర కులస్థులు ఇచ్చి నందున పోలీస్లు తప్పుడు కేసు ను యానాదులపై నమోదుచేశారని, వెంటనే యానాదులు పై నమోదు చేసిన తప్పుడు కేసును ఎత్తి వేయాలని, యానాదులు పై దాడి చేసిన అగ్ర కులస్థులును అరెస్ట్ చేయాలనీ, బక్కిరెడ్డిపాలెం గ్రామంలో భయభ్రాంతు లకు గురైన యానాదుల సంఘం వారికీ పోలీస్లు రక్షణ కల్పించాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేశారు. కార్యక్రమానికి అణగారిన కులాల ఐక్య వేదిక వ్యవ స్థాపకులు పేరం శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. తహసిల్దార్ బ్రహ్మయ్యకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎరుకుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు ధర్మ ఎరుకల, కెఎన్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి దుడ్డు వెంకటరావు,గిరిజన ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు పేరం సత్యం, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ప్రకాశం జిల్లా కన్వీనర్ తోరటి ఆనంద్ మాదిగ, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి.రఘురామ్, ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు రావినూతల కోటి మాదిగ,దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు పాలడుగు విజయేంద్ర బహుజన్, ఐఎల్‌పి రాష్ట్ర అధ్యక్షులు దాసరి సుందరం, ఓపిడిఆర్‌రాష్ట్ర అధ్యక్షులు చావాలి సుధాకర్,చీమకుర్తి మున్సిపాలిటీ కౌన్సిలర్ పాటిబండ్ల గంగయ్య, స్థానిక నేత దాసరి రవి,కుల నిర్మూలన పోరాట సమితి మండల కార్యదర్శి అరేతోటి రాంబాబు,పౌర హక్కుల సంఘం జిల్లా కార్యదర్శి వీరంజినేయులు, జాతుల కవి పిన్నిక శ్రీని వాసరావు, మాదిగ రిజర్వేషన్ పోరాటసమితి నాయ కులు చింతలపాలెం యలమందబాబు, పాటిబండ్ల వంశీ,బహుజన నాయకులు ఇస్తార్ల శంకర్ బహుజన్, ప్రజా కళమండలి రాష్ట్ర కార్యదర్శి జంగాల కోటేశ్వ రరావు, బి.సి. సంఘ నాయకులు బత్తుల మల్లికా ర్జునరావు, ఎంఆర్‌పిఎస్ నాయకులు బక్కా రాజు, జంధ్రాజాపల్లి బాలరాజు,కుల వివక్ష పోరాట వ్యతి రేకపోరాట సమితి నాయకులు తోట్టెంపూడి రామారావు, గుత్తి రాజు, కెఎన్‌పిఎస్ నాయకులు పోతురాజు,పిల్లి కోటేశ్వరరావు, కాకుమాను శ్రీనివాసరావు,గిరిజన నాయకులు కోమరిగిరి నారాయణ,చలం చర్ల అంజయ్య, బాపట్ల యంగయ్య, తోకల కిట్టు, తదితరులు పాల్గొన్నారు.

నేర నియంత్రణకు సీసీ కెమెరాలు అందించిన ఎరువుల దుకాణ యజమానులు

పొదిలి, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు మండలంలో నేర నియంత్రణ కోసం నిఘా నేతరాలను ఏర్పాటు చేస్తున్నారు. అందుకు స్పందించిన పట్టణంలోని ఎరువుల దుకాణాల అసోసియేషన్ మేమున్నామంటూ ముందుకు వచ్చారు. ఎరువులు దుకాణాల అ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ వివేమనను కలిసి సీసీ కెమెరాలను అందజేశారు. మండలంలో నేర నియం త్రణ కోసం టి.వెంకటేశ్వర్లు నేతృత్వంలో ఎస్సై వి.వేమనకు 8 సీసీ కెమెరాలను అందించిన పొదిలి ఎరువుల దుకాణాల అసోసియేషన్ నాయకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. నేర నియంత్రణ

లను పోలీసులు చేస్తున్న కట్టడి కి కార్యక్రమంలో మండల మరియు పట్టణ ప్రజలు భాగస్వాములు కావాలని ఎస్సై వి.వేమన కోరారు.

మాజీ సీఎం జగన్‌ను మర్యాదపూర్వకంగా కలసిన కేవీ రమణారెడ్డి

పొదిలి, మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గా నియమితులైన కేవీ రమణారెడ్డి గురువారం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ,పుష్పగుచ్చం అందించి సత్కరించారు. తనపై ఎంతో నమ్మకంతో రాష్ట్ర కార్యదర్శి పదవి ఇచ్చిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్కు ఈ సందర్భంగా కెవి రమణారెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు.ఆయన వెంట కంభం మాజీ ఏఎంసి చైర్మన్ వై వెంకటేశ్వర్లు ఉన్నారు.

సర్వేలను త్వరితగతిన పూర్తి చేయాలి

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: గ్రామాలలో నిర్వహిస్తున్న సర్వేలను త్వరగా పూర్తి చేయాలని యంపిడిఓ ఆర్.జనార్దన్ కోరారు. మారెళ్ళ, జమ్మల మడక, ఈదర, పూరిమెట్ల గ్రామపంచాయతీలలో జరుగుతున్న సర్వేలను ఆయన ఆకస్మికముగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీలలో జరుగుతున్న పి-4 సర్వే, వర్క్ ఫ్రాం హోం సర్వేలలో స్వయంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వేలను సిబ్బంది త్వరితగతిన పూర్తి చేయాలని మండల ప్రగతిని పెంచాలని ప్రజలలో సర్వేలపై అవగాహన కల్పిం చాలని తెలియజేశారు. గ్రామపంచాయతీలలో ఇంటి పన్నులను మార్చి నెల చివరినాటికి 100శాతం పూర్తి

చేయాలని తెలియజేశారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించి సంపద తయారీ కేంద్రంలో వర్మిని తయారు చేయుట చేపట్టాలని తెలియచేశారు.

పోలీస్ వ్యవస్థ, విధులపై విద్యార్థులకు అవగాహన

చీరాల, మేజర్‌న్యూస్: మహిళా దినోత్సవ వారోత్స వాల్లో భాగంగా స్థానిక ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో మార్చి 8న జరుగు అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని పురస్కరించుకుని గురువారం ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులకు ఓపెన్ హౌస్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎఎస్సై హరిబాబు మాట్లాడుతు ఇలాంటి పోలీస్ స్టేషన్ ఓపెన్ హౌస్ కార్యక్రమం ద్వారా విద్యార్థినీలు మహిళలు పోలీస్ వ్యవస్థపై అవగాహన పెంచుకుని, తమ హక్కులను గురించి తెలుసుకునే అవకాశం ఉంది అన్నారు. విద్యార్థినీయులకు పోలీస్ స్టేషన్లోని వివిధ విభాగాలు, వాటి విధులు, కార్యకలాపాలు గురించి వివరించారు. అనంతరం విద్యార్థులకు పలు అంశాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర కేసరి యూనివర్శిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజ మోహన్‌రావు, వైస్. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్. నిర్మలా మణి, నెహ్రూ యువ కేంద్రం జిల్లా కో ఆర్డినేటర్ కమల్ షా, సహాయ ఆచార్యులు డాక్టర్ ఉబ్బా ఈత ముక్కల, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, ఏకేయూ బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

8న ఉచిత మెగా వైద్య శిబిరం

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని శ్రీరామ్ వెంకటరంగం శెట్టి కళ్యాణ మండపం నందు కెనరా బ్యాంక్ కొత్తపట్నం శాఖ ఆధ్వర్యంలో ఉపాస్ సూపర్ స్పెషాలిటీ సౌజన్యంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 8న ఉదయం 10 గంటల నుండి మహిళలకు ప్రత్యేకంగా ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించనున్నట్లు కెనరా బ్యాంక్ సీనియర్ మేనేజర్ జి. విక్రమ్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. వైద్య పరీక్షలు అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేయడం కూడా జరుగుతుందని తెలిపారు. మండలంలోని మహిళలం దరూ ఈసద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

అంగరంగ వైభవంగా బాదం వారి నిశ్చయ తాంబూలాల వేడుకలు

నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించిన వైసీపీ నాయకులు

పొదిలి, మేజర్ న్యూస్: పొదిలి పట్టణానికి చెందిన ఉపాధ్యాయులు బాదం వెంకటేశ్వర రెడ్డి ,శారద దంపతుల ఏకైక కుమారుడు బాదం వెంకట మంజునాథరెడ్డి, వైష్ణవి రెడ్డిల నిశ్చయ తాంబూలాల కార్యక్రమం గురువారం ఒంగోలులోని లింగారెడ్డి కళ్యాణ మండపంలో అంగరంగ వైభవంగా నిర్వహిం చారు. ఈ నిశ్చితార్థ వేడుకల్లో మార్కాపురం, గిద్ద లూరు, కంభం మాజీ శాసనసభ్యులు జంకె వెంక టరెడ్డి, అన్నా వెంకట రాంబాబు, ఉడుముల శ్రీని వాసరెడ్డి లతోపాటు వైకాపా నాయకులు గొలమారి చెన్నారెడ్డి, కళ్ళం సుబ్బారెడ్డి, జి శ్రీనివాసులు, కోవెలకుంట్ల నరసింహారావు, డాక్టర్ ఎర్రం వెంకటరెడ్డి, షేక్ నూర్జహాన్ బేగం, సూరవరపు పెద్ద వెంకటరెడ్డి, మందలపు శ్రీనివాసరెడ్డి, మామిడి వెంకటేశ్వర్లు ముల్లా జాకీర్ తదితరులు హాజరై త్వరలో ఒక్కరు కాబోతున్న వధూవరులను ఆశీర్వదించారు.

సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులను పెంచాలి: కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ ఉత్పత్తులను మరింతగా పెంచాలని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. సేంద్రియ వ్యవసాయం వార్షిక ప్రణాళికపై అనుబంధ శాఖల అధికారులతో గురువారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన సమావేశం నిర్వహించారు. రసాయన ఎరువులు, పురుగుమందులు వినియోగం లేకుండా పంటలు సాగు చేయాలని కలెక్టర్ అన్నారు. సంప్రదాయ పద్ధతిలో వ్యవసాయం సాగు చేస్తేనే ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించగలమన్నారు. హరిత విప్లవం ద్వారా ఆహార ధాన్యాల కొరతను పూర్తిగా అధిగమించడం సంతోషదాయకమన్నారు. తదనంతరం ఎరువులు, పురుగు మందులు వాడకం పెరగడం, నూతన వంగడాలతో ఉత్పత్తుల దిగబడి పెంచినప్పటికీ ప్రజల ఆరోగ్యానికి భద్రత లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ వాడకం, రసాయన ఎరువులు, పురుగు మందుల వినియోగంతో క్యాన్సర్ వంటి రోగాలకు ప్రజలు గురవుతున్నారని వివరించారు. ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలంటే సంప్రదాయ వ్యవసాయానికి అనుకూలంగా రైతులు నడుంబిగించాల్సి ఉందని స్పష్టం చేశారు. రైతులే స్వయంగా విత్తనాలు సిద్ధం చేసుకోవాలన్నారు. అలాగే జీవామృతం వంటి సేంద్రియ ఎరువులను తయారు చేసుకుని

వినియోగించుకోవాలన్నారు. 2025వ సంవత్సరంలో ఒక లక్ష 7165 ఎకరాలలో సేంద్రియ పద్ధతిలోనే పంటలు సాగు చేయాలని వార్షిక ప్రణాళిక రూపొందించినట్లు ప్రకటించారు. 62097 మంది రైతులను సేంద్రియ వ్యవసాయ పద్ధతిలోకి తెచ్చేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం కొరకు సమన్వయంతో అధికారులు పనిచేయాలని ఆయన మార్గనిర్దేశం చేశారు. సేంద్రియ వ్యవసాయంపై గ్రామాలలో విస్తృతమైన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. ఇప్పటికే కొన్ని పంటలను సేంద్రియ పద్ధతిలో సాగు చేస్తున్నట్లు వివరించారు. ఈ సంవత్సరంలో వరి, శనగ, మినుము, పెసర, జొన్న, మొక్క జొన్న, కూరగాయలు, పండ్ల తోటల సాగు విస్తృతంగా వ్యాప్తి చేయాలని ఆదేశించారు. స్వయం సహాయక సంఘాలలోని మహిళా రైతులందరికీ చైతన్య కార్యక్రమాలతో అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని 362 గ్రామ సంఘాలలో సమావేశాలు నిర్వహించి, మహిళ రైతులతో చర్చించాలన్నారు. సిఎన్ఎఫ్ కింద పనిచేస్తున్న 385 మంది ఐసీపీఆర్, యూనిట్ ఇన్చార్జిలు, మాస్టర్ ట్రైనర్లను క్షేత్రస్థాయిలోకి పంపాలన్నారు. రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకం పూర్తిగా తగ్గించేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వాటి వల్ల కలిగే నష్టాలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. సేంద్రియ వ్యవసాయంపై కలిగే ప్రయోజనాలను వివరించాలన్నారు. ఈనెల 30వ తేదీలోగా ఖరీఫ్ వంటల సాగుపై గ్రామస్థాయిలో సమగ్ర ప్రణాళిక రూపొందించాలని సూచించారు. జిల్లా స్థాయిలో నిర్దేశించిన లక్ష్యాలు చేరుకునేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. సేంద్రియ ఉత్పత్తులను పెంచడమే లక్ష్యంతో అధికారులు ముందుకు సాగాలన్నారు.ఇందుకోసం డి ఆర్ డి ఏ అధికారులు సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రైతులకు అవసరమైన రుణ సదుపాయం కల్పించాలన్నారు. డ్వామా ద్వారా వ్యవసాయ కూలీలను చైతన్య పరచాలన్నారు. ఉద్యాన పంటల వైపు రైతులు మొగ్గు చూపేలా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పంటలు సాగు సమయంలోనూ, ఎరువుల తయారీ, వినియోగంపై అవగాహన కల్పించడం, దిగుబడి సమయంలో రైతులకు తగిన సూచనలు ఇవ్వాల్సి ఉందన్నారు. పంట చేతికి వచ్చిన తదుపరి రైతులకు మంచి ధర లభించేలా మార్కెట్ సౌకర్యం కల్పించాలని, ఇ-మార్కెటింగ్ విధానంపై అవగాహన కల్పించాలన్నారు. సంబంధిత వ్యక్తులతో రైతులను అనుసంధానించాలన్నారు. అనుబంధ శాఖలంతా సమన్వయంతో పనిచేస్తేనే మంచి ఫలితాలు వస్తాయని వివరించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ జిల్లా అధికారి రామకృష్ణ సేంద్రియ వ్యవసాయం ఏపీ సీఎన్ఎఫ్ డిపిఎం వాణిశ్రీ, అదనపు మోహన్ కుమార్, ఉద్యాన శాఖ ఏడి జెన్నమ్మ, డ్వామా పిడి విజయలక్ష్మి, డిఆర్డిఏ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ఒక్క శాతం సెస్: కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రభుత్వ, ప్రైవేటు భవన నిర్మాణ దారుల నుండి ఒక్క శాతం లేబర్ సెస్ వసూలుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జె.వెంకటమురళి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కార్మికుల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టం 1996 ప్రకారం ఒక శాతం లేబర్ సెస్ వసూలు చేయాలన్నారు. వసూలు చేయబడిన సెస్‌ను కార్మిక శాఖకు చలానా రూపంలో అందజేయాలన్నారు. సెస్ వసూలు చేసినా కార్మిక శాఖకు అందటం లేదన్నారు. 2 జూన్ 2014 నుండి మంజూరు చేయబడిన పనులకు సంబంధించి నివేదిక తయారు చేసి కార్మిక శాఖకు అందజేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్మిక సెస్‌ను 10 లక్షలకు మించి నిర్మించే ప్రైవేట్ భవనాలకు, ప్రభుత్వం నిర్మించే ప్రతి భవనానికి అమలు చేయాలని అధికారులకు సూచించారు. కార్మిక శాఖ సహాయ కమిషనర్ వెంకట శివప్రసాద్, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఇ అనంతరాజు, ఎడి మైన్స్ రాజేష్, వ్యవసాయ మార్కెటింగ్ మేనేజర్ రమేష్, ఇరిగేషన్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు 'సెల్ఫ్ డిఫెన్స్' రక్షణ కవచం: ఎస్పీ దామోదర్

మహిళా చట్టాలపై అవగాహన పెంచుకోవాలి - పోలీస్ మైదానంలో ఆత్మరక్షణపై విద్యార్థినులకు అవగాహన

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రతి మహిళకు తమను తాము రక్షించుకోగలిగే శక్తి ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి పథంలో నడుస్తుందని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అన్నారు. మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో పేస్, రైజ్, క్విజ్ కాలేజీలోని సుమారు 600 విద్యార్థినులకు సెల్ఫ్ డిఫెన్స్‌పై ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ ఐపీఎస్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మార్చి 8వ తేదీన జరగబోవు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మార్చి 1వ తేది నుండి 7 వరకు మహిళా సాధికార వారోత్సవాలు నిర్వహిస్తున్నామని, ఈ మహిళా సాధికార వారోత్సవాలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాల విద్యార్థినులకు ఓపెన్ హౌస్, వ్యాసరచన పోటీలు, వక్తృత్వ పోటీలు, చిత్రలేఖన పోటీలు, జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందన్నారు. నేటి సమాజంలో మహిళలు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారని, మహిళలపై దాడి జరిగే సమయంలో తమను తాము రక్షించుకోవడం

చాలా అవసరమన్నారు. మహిళా చట్టాలు, ఫోక్సో ఆక్ట్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్ బాడ్ టచ్, సామాజిక మాధ్యమాలు, సైబర్ క్రైమ్స్‌పై తీసుకోవలసిన జాగ్రత్తలు తెలుసుకొని ఉండాలని, బాలికలు తప్పనిసరిగా స్వీయరక్షణ కలిగి ఉండాలని, ఎదుటివారి నుండి తమను తాము రక్షించుకోవడం నేర్చుకోవాలని తెలిపారు. మహిళల భద్రతకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందన్నారు. మహిళలకు అవగాహన కల్పించడానికి, వారి ధైర్యాన్ని పెంచడానికి, రక్షణ గురించి ఒక అవగాహన తీసుకురావడానికి ఉపయోగపడుతుందన్నారు. మహిళలు, చిన్నారులకు అత్యవసర సమయంలో సహాయం కోసం హెల్ప్‌లైన్ నెంబర్లకు కాల్ చేసి పోలీసుల సహాయం పొందాలన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్-1098, ఉమెన్ హెల్ప్ లైన్ 181, పోలీస్ హెల్ప్ లైన్:100/112, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్:1930, పోలీస్ కంట్రోల్ రూమ్ 9121102266 అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కె. నాగేశ్వరరావు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్‌బాబు, ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, మహిళా పిఎస్ సిఐ సుధాకర్, ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ఆర్ఐ సీతారామిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం పర్యటన ఏర్పాట్లు ముమ్మరం

మొదటి పేజీ తరువాయి పెందుర్తి వెంకటేష్, వైపాలెం ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలక్రిష్ణతో పాటు మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం పర్యటన వివరాలు

8వ తేదీ ఉదయం 10 గంటలకు గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఉండవల్లి నుండి హెలికాప్టర్‌లో బయలు దేరుతారు. 10.45 గంటలకు ప్రకాశం జిల్లా తర్లుపాడు రోడ్డు మార్కాపురం మండలం, నరసింహాపురం గ్రామానికి చేరుకుంటారు. 10.45 నుండి 10.55 గంటల వరకు పబ్లిక్ రిప్రజంటేవివ్స్, అధికారులు, ఇతరులు ఆహ్వానం, 10.55 నుండి 11.15 గంటల వరకు పబ్లిక్ రిప్రజంటేవివ్స్, అధికారులతో మాట్లాడుతారు. 11.15 గంటలకు ప్రకాశం జిల్లా తర్లుపాడు రోడ్డు మార్కాపురం మండలం నరసింహాపురం గ్రామం నుండి బయలు దేరి 11.22 గంటలకు మార్కాపురం మండలం తర్లుపాడు రోడ్డు శ్రీసాయి బాలాజి హైస్కూల్ ఎదురు స్థలానికి చేరుకుంటారు. 11.22 నుండి 12.20 గంటలకు స్టాల్స్ సందర్శన, సింగింగ్ ఆఫ్ యంఓయుఎస్, రుణ సంబంధించిన తదితర స్కీమ్‌లు ప్రారంభిస్తారు.

12.20 నుండి 1 గంట వరకు విశ్రాంతి, 1 గంట నుండి 2.30 వరకు మహిళతో ముఖాముఖి. మధ్యాహ్నం 2.30 గంటలకు అక్కడ నుండి బయలు దేరి 2.35 గంటలకు అల్లూరి పోలేరమ్మ గుడికి చేరుకుంటారు. 2.35 గంటల నుండి 4.05 గంటలకు పార్టీ శ్రేణులతో మాటమంతి, 4.05 నుండి 4.30 గంటలకు జిల్లా అధికారులతో సమావేశం. 4.30 గంటలకు పోలేరమ్మ నుండి బయలు దేరి 4.37 గంటలకు నరసింహాపురం గ్రామంలోని హెలిప్యాడ్ వద్దకు చేరుకుని అక్కడ నుండి 4.42 గంటలకు బయలుదేరి 5.27 గంటలకు తాడేపల్లి మండలం ఉండవల్లికి చేరుకుంటారు.

మూల్యాంకనానికి తప్పనిసరిగా హాజరు కావాలి : పి.యర్రయ్య

బాపట్ల, మేజర్‌న్యూస్: ఇంటర్మీడియట్ సంస్కృత జవాబు పత్రాల మూల్యాంకన కొరకు తప్పనిసరిగా అధ్యాపకులు హాజరు కావాలని కోరారు జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారి పీ. యర్రయ్య. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా కమీషనర్ ఆదేశాలు మేరకు ఈ నెల 7వ తేదీ నుండి సంస్కృత జవాబు పత్రాల మూల్యాంకనం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, చీరాల నందు ప్రారంభమవుతుందని బాపట్ల జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి తెలియజేశారు. మూల్యాంకనం కొరకు 29 మంది ఎగ్జామినర్స్ , 2 ఇద్దరు చీఫ్ ఎగ్జామినర్స్, ఇద్దరు స్క్రూటైజర్స్ ను బోర్డు వారు కేటాయించటం జరిగింది, వారు అందరు తప్పనిసరిగా 7వ తేదీ మధ్యాహ్నం 1గంట కి మూల్యాంకన జరుగుతున్న ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల చీరాల నందు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

బ్రూసెల్లోసిస్ వ్యాధికి టీకాలు

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలో బ్రూసెల్లోసిస్ వ్యాధి కి టీకాలు ఈ నెల అంతా ప్రతి ఊరులో పశుసంవర్ధక శాఖ తరుపున 3నెలలు పైబడిన పడ్డ దూడలకు ఉచితంగా టీకాలు వేస్తారు.ఈ వ్యాధి సోకిన పడ్డలలో చూడి అయిన 7నుండి9 నెలల్లో గర్భస్రావం జరిగి అబార్షన్లు జరుగుతాయి తద్వారా పశువుకి, రైతులకు అధిక నష్టం జరుగుతుంది. ఈ టీకాలు ఒక్కసారి పడ్డలకు వేసినట్లయితే జీవితాంతము వ్యాధి నిరోధక శక్తిని కలిగి ఉంటాయి.తద్వారా పడ్డలలో అబార్షన్లు జరగకుండా నివారించవచ్చును. అందుకని పశుపోషకులు వ్యాధి రాక మునుపే పశుసంవర్ధక శాఖ సిబ్బంది మీ గ్రామానికి వచ్చినప్పుడు తప్పకుండా బ్రూసెల్లోసిస్ వ్యాధి కి టీకాలు వేయించుకోవాలని మండల పశుసంవర్ధక శాఖ డాక్టర్ కిరణ్ తెలిపారు.

బిఫార్మసీ విద్యార్థులకు వీడ్కోలు

వేటపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ బీఫార్మసీ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు వీడ్కోలు సభ అత్యంత వైభవంగా నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐకాన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ చీరాల సీఈఓ డాక్టర్ ఎస్.కొండలరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మసీ విద్యార్థులకు విద్యానంతరం ఫార్మా రీసెర్చిలో అత్యధిక అవకాశాలు ఉన్నాయని, అత్యధిక వేతనంతో కూడిన ఉద్యోగ అవకాశాలు ప్రపంచ వ్యాప్తంగా ఉన్నాయని తెలిపారు. మాలిక్యులర్ బయాలజీపై విద్యార్థులు దృష్టి సారించినట్లైతే అత్యంత ప్యాకేజీలతో ఉన్నత ఉద్యోగాలు ఎదురు చూస్తున్నాయన్నారు. ప్రస్తుతం దేశంలో ఫర్మసిస్ట్‌లకు అవకాశాల వెల్లువతో అడ్డగా మారిందన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ డా.వి.వి.నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచంలో హెల్త్ కేర్ ఇండస్ట్రీలో ఫార్మసి 3వ స్థానంలో ఉన్నదని, భారత దేశం 10 లక్షలకు పైగా ఫార్మసిస్టులు తమ సేవలను అందజేస్తున్నారని తెలిపారు. తదుపరి విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో అక్రిడేషన్స్ డైరక్టర్ డా.సి.సుబ్బారావు, సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ డా.కె.జగదీష్ బాబు, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్.వి.రమణ మూర్తి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

నీరు దొరకక పరుగులు తీస్తున్న చెంచు గిరిజనులు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్ద దోర్నాల గ్రామపంచాయతీ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో చెంచు గిరిజనులు, దళితులు నిరసన వ్యక్తం చేశారు. పెద్ద దోర్నాల మండల కేంద్రమైన పెద్దదోర్నాల గ్రామంలోని సుందరయ్య కాలనీలో చెంచు గిరిజనులు, దళితులు అధిక సంఖ్యలో ఉన్నారు. వారు నివాసం ఉంటున్న వీధులకు నీరు సరఫరా కాకపోవడంతో గత 2 నెలల నుండి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సిపిఎం ఆధ్వర్యంలో గురువారం సుందరయ్య కాలనీకి చెందిన చెంచు గిరిజనులు, దళితులు పంచాయతీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి పంచాయతీ కార్యదర్శి శివ కోటేశ్వరరావుకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ధర్నాకు హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దగ్గుపాటి సోమయ్య మాట్లాడారు. గత 2 నెలలుగా చెంచు గిరిజనులకు బిందె నీరు దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఒక్కో ట్యాంకరు 700 రూపాయలు వెచ్చించి, కూలీ పనులు చేసుకొని మిగిల్చుకున్న పిల్లల నోటికాడి డబ్బును నీటి కోసం ఖర్చు చేయాల్సిన దౌర్భాగ్య పరిస్థితిలో వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా కూడా పెడచెవిన పెట్టడం జరుగుతుంది అన్నారు. గత్యంతరలేని పరిస్థితిలో గిరిజనులు పంచాయతీ కార్యాలయం ముందు ఆందోళనకు దిగాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. వెంటనే సుందరయ్య కాలనీకి మంచినీటి సరఫరాను పునరుద్ధరించాలని, చెంచు గిరిజనుల నీటి కష్టాలను అధికారులు పట్టించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు దుగ్గెంపూడి తిరుపతిరెడ్డి, సిపిఎం సుందరయ్య కాలనీ నాయకులు గోన దావీదు, శీలం ఏసేబు, పానుగంటి పిచ్చయ్య, తదితరులు ఆందోళన కార్యక్రమానికి నాయకత్వం వహించారు. చెంచు గిరిజనులు కుడుముల బయన్న, ఈదర మల్లయ్య, బి.ఈరమ్మ, కె.బయన్న, బి.వెంకటేశం, కుడుముల మంతన్న తదితరులు ఉన్నారు.

బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు దరఖాస్తులకు ఆహ్వానం

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండల పరిధిలో స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకునే ఆశావహులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో ఎస్ వెంకటరమణ గురువారం తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీసీ బీసీఏ(రజక,నాయి బ్రాహ్మణ),బి సి బి (గౌడ,పద్మశాలి)బిసి డి (యాదవ)ఈ బిసి రెడ్డి,కమ్మ, ఆర్యవైశ్య, క్షత్రియ,బ్రాహ్మిన్ మరియు కాపు సామాజిక వర్గాల రాయితీ రుణాల కోసం దరఖాస్తులను ఆహ్వానించడం జరుగుతుందని ఆమె తెలిపారు.పూర్వం ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున తాత్కాలికంగా నిలిఎ వేసిన కారణంగా ఈనెల 8 నుండి కోడ్ అమలు లేనందున అవసరమైన వారు దరఖాస్తు చేసుకొనాలన్నారు.బీసి కార్పొరేషన్ నుంచి సమాచారం విడుదల చేశారని అందుకుగాను ఆసక్తికరమైన వారందరూ భట్టిప్రోలు లోని అన్ని గ్రామాల ప్రజల ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు.అదేవిధంగా బీసీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధికొరకు భట్టిప్రోలు మండలంలోని బీసీ మరియు ఈ బీసీ మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ మరియు శిక్షణ అందించి అనంతరం కుట్టుమిషన్లు ప్రభుత్వం అందించనున్నదని ఆమె తెలిపారు.ఆసక్తి కలిగిన మహిళలు ఈ అవకాశాన్ని 8వ తేదీ నుండి దరఖాస్తులు చేసుకోవాలని ఆమె కోరారు.18 నుండి 50 సంవత్సరాల మధ్యవయస్సున్న మహిళలందరూ దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు.శిక్షణా కార్యక్రమం 90 రోజులపాటు ఉచితంగా అందించబడుతుందని ఆయా ప్రాంతాల నుండి 50 కంటే ఎక్కువ మంది మహిళలు దరఖాస్తు చేసుకున్న యెడల ఆయా ప్రదేశాలలోనే శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయబడు తుందన్నారు.భట్టిప్రోలు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని తప్పకుండా వినియోగించుకోవాలని ఆమె ఈ సందర్భంగా తెలిపారు.

తిరునాళ్లకు ముందస్తు చర్యలు చేపట్టాలి: ఆర్డీవో

సింగరకొండ వార్షిక తిరుణాలను విజయవంతం చేసేందుకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని చీరాల ఆర్డీవో చంద్రశేఖర నాయుడు అన్నారు. సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి లక్ష్మీనరసింహస్వామి వార్ల 70వ వార్షిక తిరుణాల సందర్భంగా సమన్వయ కమిటీ సమావేశం ఆర్డీవో చంద్రశేఖర నాయుడు అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవిన్యూ, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు సమన్వయంతో పారిశుద్ధ్య కార్యక్రమాలు భారీ కేట్స్ భక్తులకు త్రాగునీరు సౌకర్యం కల్పించాలన్నారు. తిరుణాల సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు త్వరగా దర్శనం అయ్యేలా ఏర్పాటు చయాలని ఆలయ అధికారులకు సూచించారు. వేసవి కలం నేపథ్యంలో వీలున్నంతవరకు మంచినీటి సౌలభ్యాన్ని కల్పించాలన్నారు. ఆర్టీసీ మెడికల్ ఫైర్ అధికారులు ఎక్సైజ్ శాఖల ఆధ్వర్యంలో వారి వారి సేవలను తెలిపారు. మరల ఈనెల 11వ తేదీన జరుగునున్న సమన్వయ కమిటీ సమావేశానికి అన్ని శాఖల అధికారులు పక్కా ప్రణాళికలతో హాజరు కావాలని సూచించారు. విద్యుత్ శాఖ ఈఈ నల్లూరి మస్తాన్ రావు మాట్లాడుతూ వార్షిక తిరుణాలను దృష్టిలో ఉంచుకొని ఇప్పటికే నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యుత్ సరఫరా లో ఎటువంటి అంతరాయం ఏర్పడకుండా అవసరమైన అన్ని రకాల చర్యలు చేపట్టామన్నారు.చీరాల డిఎస్పి మోయిన్ మాట్లాడుతూ తిరునాళ్లు దొరికే మూడు రోజులపాటు సింగరకొండ ప్రాంతం అంతా కూడా సీసీ కెమెరాల నిఘా లో ఉంటుందన్నారు. ఐదుగురు డిఎస్పీలు 15 మంది సిఐలు 50 మంది ఎస్ఐలతో పాటు 700 మంది సిబ్బంది వరకు బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రధాన తిరుణాళ్ళ రోజు 14 ఉదయం 10 గంటల నుంచి 15 ఉదయం 10 గంటల వరకు సింగరకొండ వైపు వచ్చే అన్ని రహదారుల నుండి భారీ వాహనాలను నిలుపుదల చేస్తున్నామన్నారు. తిరునాళ్లకు వచ్చే భక్తుల వాహనాలను పార్కు చేసుకునేందుకు వీలుగా ఐదు ప్రదేశాలను గుర్తించామన్నారు. ప్రభల నిర్వహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని ప్రతి ప్రభకు పదిమందితో కమిటీ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రభల వద్ద ఏర్పాటు చేసే సాంస్కృతిక కార్యక్రమాల వివరాలను ముందుగానే పోలీసులకు తెలియజేసి అనుమతులు పొందాలని సూచించారు. బాణసంచా పేల్చడం వంటివి చేయరాదన్నారు. అందరి సహకారంతో తిరునళ్లను విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో ఆలయ సహాయ కమిషనర్ తిమ్మా నాయుడు, తహసిల్దార్ శ్రీ చరణ్, ఎంపీడీవో సింగయ్య, సిఐ సుబ్బరాజు తోపాటు ఆర్టీసీ వైద్యశాఖ ఆర్డబ్ల్యూఎస్ పురపాలక శాఖ పంచాయతీరాజ్ ఎక్సైజ్ శాఖ, అగ్ని మాపక శాఖ అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షులు నియామకం

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గంలోని ఐదు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులను ఆ పార్టీ అధిష్టానం ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటి అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి ఆమోదంతో మండల, పట్టణ పార్టీ అధ్యక్షుల వివరాలను డిసిసి అధ్యక్షులు షేక్ సైదా విడుదల చేశారు. దర్శి టౌన్ సిరిమల్లె పోలేష్, దర్శి రూరల్ - కరిపిరెడ్డి శ్రీరామిరెడ్డి, ముండ్లమూరు మారం కోటిరెడ్డి, తాళ్లూరు కూకట్ల వీరబ్రహ్మం, దొనకొండ రామిరెడ్డి శివారెడ్డి, కురిచేడు షేక్ చిన్న మీరావలి నియమించారు. ఈ సందర్భంగా దర్శి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ కైపు వెంకటకృష్ణా రెడ్డి నూతనంగా నియమింపబడిన అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నాయకులను కోరారు.

ఎంపిడిఓగా బ్రహ్మయ్య బాధ్యతలు స్వీకరణ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పామూరు ఎంపిడిఒ యల్.బ్రహ్మయ్య పూర్తి అదనపు బాధ్యతలతో గురువారం భాధ్యతలు స్వీకరించారు. అనంతరం పలువురు అధికారులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది నూతన ఇంచార్జి ఎంపిడిఓ ఎల్.బ్రహ్మయ్యను మర్యాద పూర్వకంగా కలిసి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భం గా ఎంపిడిఒ మాట్లాడుతూ మండలంలో అభివృద్ధి పనులకు ప్రజాసమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని ఎంపిడిఓ బ్రహ్మయ్య తెలిపారు.

పోలీస్ స్టేషన్‌కు కంప్యూటర్ వితరణ

తాళ్లూరు, మేజర్‌న్యూస్: స్థానిక పోలీస్ స్టేషన్‌కు గూడా వెంకటరెడ్డి సుబ్బమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం దర్శి సిఐ రామారావు మండల ఎస్సై ఎస్.మల్లికార్జున రావుకు గూడా ప్రసాద్ రెడ్డి, గూడా శ్రీధర్ రెడ్డి, గూడా రాజశేఖర్ రెడ్డి, గూడా సాయి ఫణింద్ర రెడ్డి కంప్యూటర్ బహుకరించారు. గూడా చిన్న బ్రహ్మారెడ్డి, గూడా గోపాల్ రెడ్డి, గూడా వెంకట సుబ్బారెడ్డి, గూడా జయరామి రెడ్డి కుమారులైన వీరు పోలీస్ స్టేషన్‌కు కంప్యూటర్ వితరణగా ఇవ్వటం అభినందనీయమని సీఐ రామారావు అన్నారు. వీరి సేవలను ఆయన ప్రశంసించారు. వీరు మండలంలో మరెన్నో అభివృద్ధి పనులు చేయాలని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మల్లిఖార్జున రావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధుల పట్ల ప్రేమ, ఆప్యాయతతో మెలగాలి

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: వృద్ధు లపట్ల ప్రతి ఓక్కరు ప్రేమ ఆప్యాయతతో మెలగాలని నిమ్స్ డాక్టరు జె చంద్రశేఖర్ పేర్కొన్నారు గురవారం మండలంలోని కనపర్తి గ్రామంలో ప్రియదర్శిని మహిళామండలి వృద్ధాశ్రమంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. వృద్ధులకు వైద్యపరిక్షలు నిర్వహించి మందులు అందచేశారు. డాక్టర్ జె.చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆశ్రమంలో వృద్ధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు వేసవి తాపానికి వాడవలసిన విధానాన్ని వివరించి అవగాహన కల్పించారు. వృద్ధుల పట్ల ప్రతి ఒక్కరూ చేయూత అందించి వారిని పసిపిల్లల్లాగా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిల్ కుమార్, చైతన్య ఆశ్రమ నిర్వహకరాలు లక్ష్మీ, గ్రామస్తులు పాల్గొన్నారు.

మంచి నీరు సరఫరా చేయాలని ఎంపిడిఓకి వినతి

దర్శి, మేజర్న్యూస్: మం డలంలోని తూర్పు చౌవటపాలెం మాది గపల్లెకు మంచి నీరు సరఫరా చేయాలని కోరుతూ రాష్ట్రదళిత సేన నియోజ కవర్గ కమిటీ ఆధ్వర్యంలో దర్శి ఎంపీడీవో కృష్ణమూర్తికి గురువారం మంచినీటి సమస్యపై వినతిపత్రంను అందచేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర దళితసేన దర్శి నియోజ కవర్గ అధ్యక్షులు గర్నెపూడి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ సంవత్సరం నుండి దర్శి మండలం తూర్పు చవటపాలెం మాదిగపల్లెకు మంచినీరు లేక ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ప్రేమ్ కుమార్ అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకొని మంచినీటి దాహతి తీర్చాలని ఆగ్రామదళితులు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాష్ట్రదళితసేన దర్శి నియోజకవర్గ ప్రధానికార్యదర్శి రాచపూడి మోషే, దంతులూరు కోటేషు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత పశు వైద్య శిబిరం

బాపట్ల, మేజర్న్యూస్: డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల బాపట్ల వారి ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం లో భాగంగా గురువారం బాపట్ల సమీప గ్రామం రేటూరు లో పశువుల ఆసుపత్రి లో మూడవరోజు రేటూరు-అప్పాపురం గ్రామాల రైతులకు సంబంధించిన గేదెలు, మేకలు, గొర్రెలకు సంబంధించి 22 పశువులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు చేసి తగిన మందులు అసోసియేట్ డీన్ డాక్టర్ డి.డి. స్మిత్ చేతుల మీదుగా మందులు ఇవ్వటం జరిగింది. అప్పాపురం గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించి తద్వారా విద్యార్థులకు శారీరిక ధృడత్వం కొరకు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పోటీలు నిర్వహించారు. ఈ ప్రత్యేక శిబిరం ఎన్ఎస్ఎస్ క్యాంపులో పశువులకు సంబంధించిన వైద్యులు డాక్టర్ శేఖర్, డాక్టర్ శైలజ, డాక్టర్ సౌమ్య, కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు డాక్టర్ డి విజయ్ కుమార్, డాక్టర్ కే లావణ్య, ఫైనల్ ఇయర్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, పిడి వెంకటేశ్వర్లు, డాక్టర్ ఆరుద్ర శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ విక్రయ దుకాణాలపై దాడి

బాపట్ల టౌన్, మేజర్న్యూస్: బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని ప్లాస్టిక్ ను అధికంగా విక్రయించే దుకాణా లపై , వ్యాపార సముదాయాలపై గురువారం సాయం త్రం మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి స్వయ ంగా సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గడియార స్తంభం వద్ద గల హెూల్ సేల్ దుకాణాల నందు ఆకస్మిక దాడులు నిర్వహించి అత్యధికంగా సుమారు 1500 కిలోల ప్లాస్టిక్ ఉత్పత్తులు స్వాధీనం చేసుకున్నారు.కమిషనర్ మాట్లాడుతూ పట్టణ పరిధిలోని వ్యాపారస్తులు ఇకనుండి ప్లాస్టిక్ ను వినియోగిస్తే సహించేది లేదని అన్నారు. పర్యావరణానికి హాని తలపె ట్టే ప్లాస్టిక్ ను అందరం స్వచ్ఛందంగా నిషేధి ంచాలని అన్నారు. దీనికి వ్యాపారస్తులు అందరూ సహక రించి బాపట్ల పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత బాపట్లగా తీర్చిది ద్దుకుందామని, పట్టణ ప్రజలు కూడాను ప్లాస్టిక్, సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను వాడడం మానేసి గుడ్డ సంచులను ఉపయోగించాలని చెప్పారు. ఇకపై ప్లాస్టిక్ ను మరో మా రు వినియోగిస్తున్నట్లు ఫిర్యాదులు వస్తే తనిఖీలు నిర్వహించి చట్టపరమైన చర్యలకు వెనుకా డబోమని కమిషనర్ దుకాణదారులకు తెలిపారు. ఈ తనిఖీల నం దు శానిటరీ ఇన్స్పెక్టర్లు సి.హెచ్.కరుణ, డి.శ్రీనివా సరావు,పురపాలక సంఘ సిబ్బంది,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

హిందువులపై దాడి ఖండించిన మద్దుల వెంకటేశ్వర్లు

బాపట్ల, మేజర్న్యూస్: హిందువులపై జరిగిన దాడిని ఖండిస్తూ భారతదేశంలో ఉన్నామా పాకిస్తాన్ లో ఉన్నామా అనే సందేహం కలుగుతుందన్నారు జిల్లా విశ్వహిందూ పరిషత్ హిందూ చైతన్య వేదిక కోశాధికారి మద్దుల వెంకటేశ్వర్లు. బాపట్ల పట్టణం బాబు నారాయణస్వామి గుడి ముందర అన్నమయ్య జిల్లా రాయచోటిలో వీరభద్ర స్వామి పార్వేట ఉత్సవం జరుగుతున్న సమయంతో పరమతస్తుల దాడిని ఖండిస్తూ నిరసన తెలియజేశారు విశ్వహిందూ పరిషత్ హిందూ చైతన్య వేదిక సభ్యులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా రాయఛోటిలో వీరభద్రస్వామి పార్వేట ఉత్సవం మీద ముస్లింల దాడిని, హిందువుల మీద జరుగుతున్న ఏకపక్ష దాడులను ప్రభుత్వాలు నియంత్రించలేకపోతున్నాయి అన్నారు. గత 6 నెలలుగా పెడన,రాయచోటి, వి.కోట,దాచేపల్లి తదితర ప్రాంతాల్లో ప్రశాంతంగా పండుగలు చేసుకుంటున్న హిందువులపై పరమతస్తుల దాడులు మనం చూస్తూనే ఉన్నాం.దురదృష్టవశాత్తూ ప్రభుత్వం, దాడులు చేసిన వారిపై చర్యలు తీసుకోవలసిన కఠిన చర్యలు బాధితులపై తీసుకోవడం అత్యంత అభ్యంతరకరం. పోలీసులు కూడా కేసులు కట్టే విషయంలో వారు ఎక్కడ బాధపడతారో అని బాధితులైన హిందువుల మీద తీవ్రమైన సెక్షన్లు పెట్టి వాళ్ళ మనోభావాలు ఎక్కడ దెబ్బ తింటాయో అని సున్నితంగా వ్యవహరించడం హిందువులకు పుండు మీద కారం చల్లినట్టుగా ఉన్నది.దాడులు జరిగిన ప్రతి సందర్భంలో ముందుగా హిందువులను అరెస్ట్ చేయడం, దాడులు చేసిన పరమతస్తుల జోలికి వెళ్ళక పోవడం, వారి పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న బుజ్జగింపు ధోరణికి అద్దం పడుతుంది. తేదీ.04-3-25 న రాయచోటిలో హిందువులు సాంప్రదాయ బద్ధంగా దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో జరుపుకునే వీరభద్ర స్వామి పార్వేట ఉత్సవంలో పరమతస్తులు అకస్మాత్తుగా జొరబడి దాడులు చేసి, మసీదు లోకి పారిపోవడం అది కూడా పోలీసుల సాక్షిగా జరగడం వెనుక వాళ్ళ ముందస్తు కుట్ర ఉన్నది.పోలీసుల మీద కూడా దాడులకు తెగబడ్డారు అంటే వారి దాడుల వెనక ఎవరున్నారో వాళ్ళ దాడుల లక్ష్యం ఏంటో కూడా విచారణ చేయాల్సిన అవసరం ఉన్నది.పోలీసుల మీద తిరగబడ్డ వీడియోలు చూస్తుంటే వారికి దాడులు ఎలా చేయాలో సంపూర్ణ శిక్షణ ఉన్నది అన్నది కఠిన సత్యం.ఈ సందర్భంగా పోలీసులకు, స్థానిక ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించిన హిందువుల మీదే బలమైన కేసులు పెట్టి ఇంత అల్లరికి కారణమై ఏకంగా పోలీసుల మీదే దాడి చేసిన వారి మీద నామమాత్రపు కేసులు పెట్టడాన్ని మేం తీవ్రంగా ఖండిస్తున్నాం. పరమతస్తులకు నాయకులం అని చెప్పుకునే వాళ్ళు హిందువులు ఎంత సంఖ్యతో ఉత్సవాలు జరుపుకోవాలో చెప్పే సాహసం చేస్తున్నారు అంటే మనం భారత్ లో ఉన్నామా? పాకిస్తాన్ లో ఉన్నామా అనే సందేహం కలుగుతుంది..

మీ పండగలప్పుడు మీరు ఇంట్లోనే ప్రార్థనలు చేసుకోవచ్చు కదా? వందల వేల సంఖ్యలో బహిరంగ ప్రదేశాల్లో ఎందుకు చేస్తున్నారు ? అని మేం కూడా ప్రశ్నించవచ్చు.ఈ సందర్భంగా సదరు నాయకులు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం మాది..మీరు వారి మీద చెయ్యేస్తే నేరుగా నామీద ప్రభుత్వం మీద చెయ్యేసినట్టే అని పోలీసులను బెదిరిస్తున్నారు.అంటే అతనికి ప్రభుత్వం ఇంతగా లొంగిపోయిందా అని అనుమానం వస్తుంది.మేం కూడా ఈ ప్రభుత్వానికే ఓటు వేశాం హిందువుల ఓట్లు తోనే ఈ ప్రభుత్వ ఏర్పాటు అయిందని చాలా స్పష్టంగా చెప్పు, సదరు నాయకుడిని నోరు అదుపులో పెట్టుకొని శాంతి భద్రతలను కాపాడే విషయంలో పోలీసులకు సహకరించాలని సూచిస్తున్నాం అని డిమాండ్లు తెలియజేశారు.భక్తులు, మహిళలు,చిన్నపిల్లల మీద అనుచిత%శి%గా లాఠీచార్జీ చేసిన సీఐ,ఎస్ఐ లను సస్పెండ్ చేయాలి. రాష్ట్ర వ్యాప్తంగా (వి.కోట, పెడన, దాచేపల్లి, రాయచోటి) హిందూ ఉత్సవాలు, వూరేగింపుల మీద జరుగుతున్న దాడుల విషయంలో సిట్టింగ్ హైకోర్టు జడ్జి తో న్యాయ విచారణ జరిపించాలి.హిందూ దేవాలయాలు, ఉత్సవాలకు ప్రభుత్వం తగిన భద్రత కల్పించాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయోజక్ ఉల్లగంటి శ్రీనివాస్, జిల్లా సహ సంయోజక బండారు జ్వాల నరసింహం, విశ్వహిందూ పరిషత్ హిందూ చైతన్య వేదిక జిల్లా కోశాధికారి మద్దుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధంపై పలు వార్డులు పరిశీలన

బాపట్ల టౌన్, మేజర్న్యూస్: బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని పలు వార్డులను గురువారం మునిసిపల్ కమిషనర్ జి. రఘునాథ రెడ్డి పర్యటించారు. శ్రీనివాసరావు నగర్, కర్లపాలెం రోడ్డు వద్ద కార్మికులతో నేరుగా మాట్లాడి వార్డుల నందు నిర్వహిస్తున్న పారిశుధ్యం పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వార్డుల నందు బ్లాక్ స్పాట్స్ ఎక్కడ లేకుండా చూడాలని అన్నారు. చెత్త ను రోడ్లపై లేకుండా ఎప్పటికప్పుడు తరలించాలని అన్నారు. డోర్ టు డోర్ కలెక్షన్ తప్పక ప్రతిరోజు చేయాలన్నారు.తడి చెత్త, పొడి చెత్త, హానికర వ్యర్థ్యాలను వేరు చేసి ఇచ్చేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. తడి చెత్త ద్వారా హెూమ్ కంపోస్టింగ్ తయారీ విధానం పై అవగాహన కల్పించాలాన్నారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛఆంధ్ర కార్యక్రములో భాగంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం పై ప్రజలకు అవగాహన కల్పించాలని సచివాలయ పారిశుధ్య కార్యదర్శులకు సూచించారు. అనంతరం రైల్వే స్టేషన్ వద్ద గల చంద్రకళా పార్కును పరిశీలించిన ఆయన పార్కు సుందరీకరణకు సంబంధించిన పనులు పూర్తి అయినందున పట్టణ ప్రజలకు పార్కును అందుబాటులోకి తీసుకువచ్చే విషయమై ఇంజనీరింగ్ విభాగ అధికారులతో మాట్లాడారు. అనంతరం పట్టణ నీటి సరఫరా రిజర్వాయర్ వద్ద దిగువ ప్రాంతాలకు మంచినీటి సరఫరా చేసే ట్రాక్టర్ ట్యాంకర్లు రోజువారి ట్రిప్పుల షీటును తనిఖీ చేశారు. వారి వెంట పురపాలక సంఘ సిబ్బంది ఉన్నారు.

నిరంతరం డ్రోన్ కెమెరాలతో గస్తీ

బాపట్ల జిఆర్పి ఎస్ఐ ఎల్.సరస్వతి

బాపట్ల, మేజర్న్యూస్: క్రైమ్ ప్రోన్ పరిసరలుగా గుర్తించి రైల్వే ట్రాక్ పరిసరాలను డ్రోన్ కెమెరాలను ఉపయోగించి నిరంతరం పర్యవేక్షిస్తున్నామన్నారు జిఆర్పి ఎస్సై ఎల్ సరస్వతి. గురువారం బాపట్ల రైల్వే స్టేషన్ పరిధిలో డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా నేటి దినపత్రిక సూర్య రిపోర్టర్ తో ఆమె మాట్లాడుతూ బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు రైల్వే డిఎస్పి అక్కేశ్వరరావు, రైల్వే సీఐ శ్రీనివాసరావు సమక్షంలో బాపట్ల రైల్వే స్టేషన్ పరిధిలో రైల్వే ట్రాక్ పరిసర ప్రాంతాలలో నేర నియంత్రణనకు డ్రోన్ కెమెరాల తో నిరంతరం గస్తీ నిర్వహిస్తున్నామన్నారు ఎస్సై సరస్వతి. రైల్వే స్టేషన్ శివారులో ట్రాక్ వెంబడ నిర్మానుషమైన ప్రదేశాల్లో క్షుణ్ణంగా పరిశీలించి. రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారించి ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా అడ్డుకట్ట వేస్తున్నామన్నారు. దారి దోపిడీలు,

సెల్ఫోన్ దొంగతనాలు, ఆత్మహత్య చర్యలు, ట్రాక్ వెంబడి కేబుల్ వైరు దొంగతనాలు, గంజాయి వినియోగం, చైన్ స్నాచింగ్ వంటి నేరాలు జరగకుండా తగిన చర్యలు చేపట్టామన్నారు. నేరాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న నిశ్చితా ప్రదేశాలను ముందుగా గుర్తించి అసాంఘిక కార్యకలాపాలు, ఆత్మహత్యలు,నేరాలు జరగకుండా తగిన చర్యలు చేపట్టామన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక, క్రిమినల్ చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

పెద్ద ఎత్తున తరలిరావాలి

- వడ్రాణం మార్కండేయులు

బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: ఈనెల 14న పిఠాపురంలో జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవానికి బాపట్ల నియోజ కవర్గం నుండి జనసైనికులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు బాపట్ల నియోజకవర్గ ఆవిర్భావ దినోత్సవ పార్లమెంట్ సమన్వయకర్త వడ్రాణం మార్కండేయులు.బాపట్ల నియోజ కవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ లో జరిగిన జనసేన పార్టీ ఆత్మీయ సమావేశంలో ఈ నెల 14న పిఠాపురంలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో జరుగు జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ సభను బాపట్ల నియోజకవర్గం నుండి జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఆవిర్భవసభను విజయవంతం చేయాలని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆవిర్భావ దినోత్సవం బాపట్ల పార్లమెంటు సమన్వయకర్త వడ్రాణం మార్కండేయ బాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాయిపాటి అరుణ. ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి, వేటపాలెం నాయకులు ఉగ్గిరాల మార్కండేయులు, జనసైనికులు వీర మహిళలు కర్లపాలెం మండలం. పిట్లల వాని పాలెం మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణలో డ్రోన్ కెమెరాలు పాత్ర ఎంతో కీలకం

– పోలీస్ శాఖకు కామేపల్లి వాసి రాంబాబు డ్రోన్ కెమోరా బహుకరణ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లా పరిధిలో లా అండ్ ఆర్డర్ కాపాడుట, నేరాలు, ట్రాఫిక్ నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా, విపత్తు నిర్వహణ, ఇతర పోలీసింగ్ అవసరాల కొరకు కామేపల్లి గ్రామానికి చెందిన ఏల్లూరు రాంబాబు అనే వ్యక్తి గురువారం ఒంగోలులోని ఎన్టీఆర్ కళాక్షేత్రంలో జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్‌కు అత్యాధునిక సాంకేతికత కూడిన డ్రోన్ కెమెరాను అందజేశారు. జిల్లా పోలీస్ శాఖకు సామాజిక బాధ్యత, సేవా స్ఫూర్తితో పోలీస్‌శాఖకు ఒక డ్రోన్‌ను బహుకరించడం అభినందనీయమని ఎస్పీ పోలీస్ శాఖ తరుపునకి కృతజ్ఞతలు తెలిపారు. డ్రోన్‌ను జరుగుమల్లి పోలీస్‌స్టేషన్‌కు ఎస్పీ అందచేశారు. జిల్లాలో నేరాలను నియంత్రించే చర్యల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా నేరాలు నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలపై మారుమూల ప్రాంతాలను ముందుగా గుర్తించి, ఆయా ప్రాంతాలపై నిఘా పెట్టేందుకు 30 డ్రోన్లను వినియోగిస్తున్నామని ఎస్పీ తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ డ్రోన్ టెక్నాలజీని వినియోగించి, నేరాల కట్టడికి చర్యలు చేపడుతున్నట్లు, ప్రతీ పోలీసు స్టేషను పరిధిలో చైన్ స్నాచింగ్స్, ఈవ్ టీజింగు, రహదారి ప్రమాదాలు, దొంగతనాలు, రద్దీ ఏరియాలు, అసాంఘిక కార్యకలాపాలు జరిగే ప్రాంతాలు, ఇతర నేరాలు జరిగేందుకు అవకాశం ఉన్న శివారు, నిశిత ప్రాంతాలను, తోటలు, బహిరంగ ప్రదేశాలను ముందుగా గుర్తించి, ఆయా ప్రాంతాలపై డ్రోన్స్ పంపి నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు. వివిధ విఐపిల బందోబస్తులలో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయలు జరగకుండా డ్రోన్ కెమెరాలను ఉపయోగించడం జరుగుతుందని, ముఖ్య కూడళ్ళలో ట్రాఫిక్ నియంత్రణ, సుదూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులపై నిఘా పెట్టేందుకు 30 డ్రోన్స్ వినియోగిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, సింగరాయకొండ సీఐ హాజరత్తయ్య, జరుగుమల్లి ఎస్సై మహేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే వర్ధంతి రాష్ట్ర సదస్సు జయప్రదం చేయండి

చీమకుర్తి, మేజర్‌న్యూస్: భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతిని మార్చి 10 న రాష్ట్ర సదస్సు కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరుగుతుందని కేఎన్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి దుడ్డు వెంకటరావు పిలుపునిచ్చారు. నరసరావుపేటలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుంది. ఈ సదస్సులో హిందూ ఫాసిజం- పీడిత కులాల మహిళపై ప్రభావం అనే అంశం మీద బి అనురాధ బి అనురాధ మాట్లాడతారు. మధ్యాహ్నం రెండు గంటలకు మహిళలపై అత్యాచార హత్యలు- ప్రతిఘటన పోరాటాలు అనే అంశం మీద అంబటి నాగయ్య తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడతారు ఈ సదస్సును రాష్ట్రంలోని ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేసి సావిత్రిబాయి పూలే కు నివాళులర్పించాలని కోరుతూ చీమకుర్తి ఎమ్మార్వో కార్యాలయం వద్ద కరపత్ర ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా కళామండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జే కోటి ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు పాలడుగు విజయేంద్ర బహుజన్, ఎరుకుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు మోహన్ కుమార్ ధర్మ, గిరిజన ప్రజా పోరాట సమితి రాష్ట్ర నాయకులు పేరం సత్యం, ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షుడు చావాలి సుధాకర్ ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ తోరటి ఆనంద్, ఐ ఎల్ పి రాష్ట్ర నాయకులు దాసరి సుందరం,రచయిత పిన్నిక శ్రీనివాస్, పౌర హక్కుల సంఘం జిల్లా కార్యదర్శి వీరాంజనేయులు, ఎంఆర్పీఎస్ జిల్లా కన్వీనర్ కోటి, బీసీ సంఘం నాయకులు బత్తుల మల్లికార్జున్, ఎరుకల హక్కుల పోరాట సమితి నాయకులు పేరం శ్రీను, చింతలపాలెం బాబు ,ఐదవ వార్డు కౌన్సిలర్ పాటి బండ్ల గంగయ్య ఆరెతోటి రాంబాబు, గంటనపల్లి పోతురాజు, ఇస్తర్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

స్మశాన వాటిక వద్ద జరిగిన హత్య కేసులో నలుగురు ముద్దాయిలకు జీవితఖైదు

రూ.60,000లు జరిమానా విధించిన 3వ అదనపు జిల్లా జడ్జి

నిందితులకు శిక్ష పడటంలో సమర్ధవంతముగా విధులు నిర్వహించిన పోలీసు అధికారులను, సిబ్బందిని ప్రత్యేకముగా అభినందించిన ప్రకాశం జిల్లా యస్.పి.ఎ.ఆర్.దామోదర్..

చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి మండలం, కె.వి. అగ్రహారం గ్రామమునకు చెందిన వాడపల్లి రమణయ్య క్రేన్ ఆపరేటర్ అను వ్యక్తి అదే గ్రామానికి చెందిన 1వ ముద్దాయి తొట్టెంపూడి వెంకటేశ్వర్లు అలియాస్ బుల్లోడు యొక్క భార్యతో అక్రమ సంబంధం కలిగి వున్నట్లు, సదరు విషయమై ఏ1 ముద్దాయి తన భార్యను పుట్టింటికి పంపించగా ఆమె తన పుట్టింట్లో ఉంటూ మనస్తాపానికి గురై ఆత్మ హత్య చేసుకున్నట్లు, సదరు విషయమై వి.రమణయ్యపై మర్రిపూడి పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదై, ఆ కేసులో 1వ ముద్దాయి, మృతుడు రమణయ్యతో రాజీ చేసుకొని, తదుపరి తన భార్య మరణమునకు కారణమైన వ్యక్తిని (రమణయ్యను) చంపవలెనని తన కుటుంబ సభ్యులతో మాట్లాడుకొని నిర్ధారించుకొని ఒక పథకం ప్రకారం తేది 04.05.2018 రాత్రి షుమారు 09:00 గంటల ప్రాంతములో చీమకుర్తి నుండి కె.వి. అగ్రహారంనకు తన మోటారు బైకుతో వెళ్ళుచుండగా చీమకుర్తి క్రైస్తవ స్మశాన వాటిక వద్ద రమణయ్య తన మొబైల్ లో మాట్లాడుచుండగా ముద్దాయిలైన తొట్టెంపనూడి వెంకటేశ్వర్లు, తొట్టెంపూడి రాంబాబు, కాకి రాము మరియు టి.బాలకృష్ణ అనువారలు మృతుడు అయిన వాడపల్లి రమణయ్యపై దాడి చేసి రమణయ్యను చాకుతో గొంతుకోసి చంపినట్లు, సదరు సంఘటనపై వాడపల్లి యలమంద చీమకుర్తి పోలీస్ స్టేషన్ నందు రిపోర్టు ఇవ్వగా, సదరు కేసును ఒంగోలు రూరల్ సి.ఐ. యం.మురళీ కృష్ణ దర్యాప్తు ప్రారంభించగా తదుపరి విచారణ ఒంగోలు ట్రైనీ ఐ.పి.యస్. సుమిత్ గరుడ్ కేసు దర్యాప్తు చేసి చార్జిషీటు దాఖలు చేశారు. అనంతరం అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీమతి. వై.ప్రశాంతికుమారి ప్రాసిక్యూషన్ తరుపున వాదించారు. పోలీస్ సిబ్బంది సాక్షులను కోర్టులో సమయానుసారం హాజరు పరుస్తూ ప్రకాశం జిల్లా ఎస్పీ మార్గ దర్శకత్వంలో పటిష్టమైన గుడ్ ట్రయల్ మానిటరింగ్ ద్వారా సమర్ధవంతంగా విచారణ నడిపి సరైన సాక్ష్యాధారాలతో నిందితులపై నేరనిరూపణ చేసినందున తేది 06.03.2025 న గౌరవ ఒంగోలు మూడవ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి డి.రాములు నిందితులకు యావజ్జీవ కఠిన కారాగార శిక్ష మరియు ఒక్కొక్కరికి రూ.15000లు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. సదరు కేసులో సరైన సాక్ష్యా ధారాలు కోర్టులో ప్రవేశపెట్టి సమర్ధవంతంగా ట్రయల్ మానిటరింగ్ చేసి నిందితుడు శిక్షించబడటంలో క్రియాశీలక పాత్ర పోషించిన పోలీస్ అధికారు లను, సిబ్బందిని ప్రకాశం జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

బాదం వారి నిశ్చయ తాంబూలాల కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ వెంకాయమ్మ

పొదిలి, మేజర్‌న్యూస్: పట్టణానికి చెందిన ఉపాధ్యాయులు బాదం వెంకటేశ్వర రెడ్డి ,శారద దంపతుల ఏకైక కుమారుడు బాదం వెంకట మంజునాథరెడ్డి, వైష్ణవి రెడ్డిల నిశ్చయ తాంబూలాల కార్యక్రమం గురువారం ఒంగోలులోని లింగారెడ్డి కళ్యాణ మండపంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ నిశ్చితార్థ వేడుకల్లో జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ , పొదిలి మానవతా స్వచ్ఛత సంస్థ సభ్యులు మువ్వల పార్థసారథులు హాజరై త్వరలో ఒక్కరు కాబోతున్న వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, బాదం వెంకటేశ్వర రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

తంబళ్లపల్లె ఆరోగ్య కేంద్రానికి కుర్చీల బహుకరణ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తంబళ్లపల్లె ఆరోగ్య కేంద్రానికి కీర్తిశేషులు డాక్టర్ వైజా సత్యాన్వేషణ జ్ఞాపకార్థం ఆమె మాతృమూర్తి వైజా తులశమ్మ 20 కుర్చీలు, 2 లాంగ్ బెంచీలు బహుకరించారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు, గ్రామస్థుల సౌకర్యార్థం కుర్చీలు, బెంచిలను అందజేసినట్లు వారు చెప్పారు. ఈ కార్యక్రమములో రీడ్స్ ముఖ్య కార్యనిర్వహణాధికారి డాక్టర్ వైజా సత్యభూపాల్ రెడ్డి, డైరెక్టర్ వైజా తులశమ్మ, కేఎస్ పల్లె ఆరోగ్యకేంద్రం డాక్టరు, సిబ్బంది, తంబళ్లపల్లె ఆరోగ్య కేంద్రం సిబ్బంది వైజా నాగలక్ష్మి, యామిని, కళావతి, పంచాయతీ కార్యదర్శి కొండా శ్రీకాంత్ రెడ్డి, ఆర్బీకే ఏఏ నాగలక్ష్మి, డిజిటల్ అసిస్టెంట్ డేనియల్, గ్రామస్థులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు సరుకుల పంపిణీ

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మద్దిపాడు గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు సరుకుల పంపిణీ చేశారు. గురువారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామంలోని వీధులను శుభ్రపరచి. మురుగు కాలువలను బాగుపరచి బ్లీచింగ్ చల్లుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచుతున్న పారిశుద్ధ్య కార్మికులకు గ్రామపంచాయతీ సర్పంచ్ మద్దిరాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కార్యదర్శి నూరుల్లా గ్రామపంచాయతీ వార్డు సభ్యుడు నూనె శ్రీనివాసరావు చేతుల మీదగా పదిమంది కార్మికులకు ఒక లీటర్ పారాషూట్ కొబ్బరి నూనె డబ్బా, ఒక్కొక్కరికి 10 సంతూర్ సబ్బులు, 10 రింగ్ సబ్బులు, బ్లౌజులు, వాటర్ ప్రూఫ్ షూస్ ఇవ్వడంతో తమ పట్ల ఇంత జాగ్రత్త వహిస్తున్నందుకు కార్మికులు సంతోషం వ్యక్తం చేశారు.

నేర నియంత్రణకు 12 సీసీ కెమెరాలు అందించిన సర్పంచ్ వెంకట సుబ్బారెడ్డి

పొదిలి, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు మండలంలో నేర నియంత్రణ కోసం నిఘా నేతరాలను ఏర్పాటు చేస్తున్నారు. అందుకు స్పందించిన ఓబులక్కపల్లి సర్పంచ్ ఆవుల వెంకట సుబ్బారెడ్డి నేను సైతం అంటూ ముందుకు వచ్చారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ వివేమనను కలిసి, 50,000 విలువ కలిగిన12 సీసీ కెమెరాలను సర్పంచ్ ఆవుల వెంకట సుబ్బారెడ్డి అందజేశారు. మండలంలో నేర నియంత్రణ కోసం టి.వెంకటేశ్వర్లు నేతృత్వంలో ఎస్సై వి.వేమనకు 12 సీసీ కెమెరాలను అందించిన సర్పంచ్ వెంకటసుబ్బారెడ్డిని ఎస్సై ప్రత్యేకంగా అభినందించారు. నేర నియంత్రణలను పోలీసులు చేస్తున్న కట్టడి కార్యక్రమంలో మండల మరియు పట్టణ ప్రజలు భాగస్వాములు కావాలని ఎస్సై వి.వేమన కోరారు.